RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్, ఆదివారం 7 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :7 పేజీలు 8వెల/5 రూ

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krish-

## సిరీస్ పట్టేశారు


-వన్డేల్లో తొలి సెంచరీ బాదిన యశస్వి జైశ్వాల్

సౌత్ఆఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ 2 భారత్ కైవసం



7లో..

## పొంకనాల పోషిగాళ్లు వద్దు..



- మంచోళ్లను సర్పంచులుగా ఎన్నుకోండి
- ఆరునూరైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తాం
- నల్లగొండపై కక్షగట్టే బీఆర్ఎస్ పట్టించుకోలే
- ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకూ న్యాయం: సీఎం రేవంత్‌రెడ్డి
- మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత వారిదే..
- రాష్ట్రంలో 3 కోట్ల మందికిపైగా సన్నబియ్యం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం
- తెలంగాణ సమగ్రాభివృద్ధి చాటేందుకే గ్లోబల్ సమ్మిట్
- దేవరకొండలో ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**సూర్యాపేట, 6 డిసెంబర్, తరంగాలు:** 'క్వార్టర్‌కో, హాఫ్‌కో, ఫుల్‌కో ఆశప డి స్థానిక సంస్థల ఎన్నికల్లో పొంకనాల పోషిగాళ్లకు ఓటెయొద్దు.. మంచివారికి అవకాశం ఇస్తే గ్రామాలు అభివ ృద్ధి చెందుతాయి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఆరు నూరైనా ఎస్ఎల్‌బీసీ (శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్) టన్నెల్‌ను ఈ ప్రభుత్వంలో పూర్తి చేసి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొం డ ప్రజలపై కక్ష కట్టి ప్రాజెక్టును పూర్తి చేయలేదని విమర్శించారుపదేండ్ల

వివరాలు 2లో..

## రూపాయి పతనం ప్రతికూలమేమీ కాదు

-కరెన్సీ హెచ్చుతగ్గులు సర్వసాధారణం

-అవి ఆర్థిక వ్యవస్థ పనితీరుకు ప్రామాణికం కాబోదు !

-కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, 6 డిసెంబర్, తరంగాలు:** అంతర్జాతీయ రూపాయి విలువ పతనం ప్రతికూలం కా దు. అది సర్వసాధారణం. రూపాయి విలువ తగ్గినప్పుడు.. మన ఎగుమతి దారులు ఆ తగ్గుదల అంశాన్ని సద్వినియోగం చేసుకుం టున్నారు. ఇది నేను కచ్చితంగా చెప్పగల ను. మన ఉత్ప త్తులపై విదేశాల్లో సుంకాలు పెరుగుతున్న వేళ ఇదికాస్త సానుకూలమైన అంశం. కరెన్సీ హెచ్చుతగ్గులు ఆర్థిక వ్యవస్థ పనితీ రును ' అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష' స్థాయికి పడిపోవడంపై శనివారం ఆమె 'హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్' వేదికగా ప్రసంగిం చారు. రూపాయి పతనం వంటి పరిస్థితులు ఎగుమతి దా రులకు ప్రయోజనకరమేనని అభిప్రాయ పడ్డారు. ఇప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ మూ లాలు బలంగా ఉన్నాయని కొ నియాడారు. బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పు డు కంటే, అధికారంలోకి వచ్చిన

వివరాలు 2లో..

## గోవాలో ఘోర అగ్నిప్రమాదం..

సిలిండర్ పేలి 23 మంది మృతి



2లో..

## కేంద్రం కన్నెర్ర





- 'ఇండిగో' ప్రయాణికుల సొమ్ము రీఫండ్ చేయాలని ఆదేశం
- నేటి రాత్రి 8 గంటల వరకు గడువు
- రీఫండ్ చేయకపోతే కఠిన చర్యలుంటాయని హెచ్చరికలు
- సంస్థ సీఈవో పీటర్‌కు డీజీసీఏ నోటీసులు
- 24గంటల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశం
- సర్వీసుల రద్దుపై విచారణకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్న 'పీఎంవో'

**న్యూఢిల్లీ, 6 డిసెంబర్, తరంగాలు:** ఐదురోజులుగా ఇండిగో సర్వీసులకు అంతరాయం, రద్దు అంశం విమాన ప్రయాణికులకు తలనొప్పిగా మారింది. కొద్దిరోజులుగా ఈ విమా నాయన సంస్థ టిక్కెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిలో భాగంగానే శనివా రం కూడా చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ముంబై, ఢిల్లీ విమానాశ్రయాల పరిధిలో 500 సర్వీసులకు పైగా రద్దయ్యాయి. వేలాది మంది ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే చిక్కుకుపోయారుఇండిగో సంక్షో భంపై కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ స్పందించింది. ఆదివారం రాత్రిలోపు ప్రయాణికుల టికెట్ల సొమ్ము రీఫండ్ చేయాలని ఆదేశించింది. నిబంధనలు ఉల్లంఘిం చినా, రీఫండ్ చేయకపోయినా చర్యలు తప్పవని, అవసరమైతే భారీ జరిమానా సైతం విధిస్తామని హెచ్చరించింది. విమాన సర్వీసుల అంతరాయంపై కేంద్రం ఇప్పటికే ఉన్న తస్థాయి విచారణకు ఆదేశించింది. అందుకు నలుగురు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పా టు చేసిందిమరోవైపు ఈ అంశంపై ప్రధాని మోదీ కూడా ఆరా తీశారు. పీఎంవో కార్యాలయ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అలాగే విమాన సర్వీసుల రద్దుపై స్టేటస్ రిపోర్టు సమర్పించేలా పౌర విమానయాన మంత్రిత్వశాఖతోపాటు డీజీసీఏకు కోర్టు ఆదేశాలివ్వాలని ఓ పిటిషనర్ సుప్రీం కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. విచారణ కోసం ప్రత్యేక బెంచ్ కేటాయించాలని కోరారు. ఈ పిల్‌పై సుప్రీం కోర్టు విచారణకు అనుమతించినట్లు సమాచారంఇండిగో సంక్షోభానికి కారణంగా గత నవంబర్‌లో ఫ్లైట్ డ్యూటీ టైం లిమిటేషన్స్ (ఎఫ్‌డీటీఎల్) మార్గదర్శకాలే కారణమని పౌర విమానయానశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. ఆ మార్గదర్శకాల ప్రకారం ఇండిగో సంస్థ అవసరం మేరకు పైలట్లను సమకూర్చుకోలేకపోయిందని తెలిపారుప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఆదివారం

వివరాలు 2లో..

## 10 నుంచి భారత్, అమెరికా వాణిజ్య చర్చలు



2లో..

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ప్రముఖులు



2లో..

## 'డీప్ ఫేక్' నియంత్రణకు ప్రైవేటు బిల్లు

- లోక్‌సభలో ప్రవేశపెట్టిన శివసేన ఎంపీ శ్రీకాంత్



2లో..

## గ్లోబల్ సమ్మిట్ ఆర్థిక సదస్సు

డిసెంబర్ 8న 1.30 గంటలకు ప్రారంభం, 9న సాయంత్రం 6 గంటలకు ముగింపు

TELANGANA RISING GLOBAL SUMMIT



- సమ్మిట్‌ను ప్రారంభించనున్న గవర్నర్.. తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం
- 6 ఖండాలు, 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధుల రాక
- ముఖ్యులకు ఇబ్బంది తలెత్తితే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం
- మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, 6 డిసెంబర్, తరంగాలు:** భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో ప్రభుత్వం నిర్వహించే తెలంగాణ గ్లోబల్ రైజింగ్ 2025 సమ్మిట్ పూర్తిగా ఆర్థిక సదస్సు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 2047

వివరాలు 2లో..

## త్వరలో బీజేపీ కొత్త చీఫ్!

ఈ నెలాఖరులో లేదా కొత్త ఏడాది ప్రారంభంలో..

రేసులో ధర్మేంద్ర ప్రధాన్.. దక్షిణాది నుంచి పరిశీలనలో కిషన్‌రెడ్డి పేరు

**హైదరాబాద్,6 డిసెంబర్, తరంగాలు:** త్వరలో బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిని ఢిల్లీ నాయకత్వం నియమించనుంది. ఇందుకు సంబంధించిన కసరత్తును అగ్రనా యకత్వం ఇప్పటికే చేపట్టిం ది. గత కొంతకాలంగా బీజేపీ జాతీయ నూతన అధ్యక్షుడి నియామక అంశం వాయిదాపడుతూ వస్తోంది. అయితే వీలైనంత త్వరగా దీనిని కొలిక్కి తేవాలని కేంద్ర పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది ఈక్రమంలోనే ఈనెల చివరన లేదా కొత్త ఏడాది ప్రారంభంలో బీజే పీ నూతన జాతీయ అధ్యక్షుడి పేరును అధిషా'నం ప్రకటించే వీలున్నట్లుగా పార్టీ లో చర్చ జరుగుతోంది. అయితే అధ్యక్షు డు ఎవరై ఉంటారనే చర్చ కూడా జోరుగానే





వివరాలు 2లో..

## రూపాయి పతనంప్రతికూలమేమీ కాదు

మొదటి పేజి తరువాయి

తర్వాతే ఆర్థిక వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉందని చెప్పుకొచ్చారు. దేశంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా రూపాయిపై చర్చ జరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. యా వత్ దేశవ్యాప్తంగా ఒక కుటుంబ పొదుపు తగ్గుతోందన్న ఆందోళన లను తోసిపుచ్చారు. పైగా ఆస్తులు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు.

## గోవాలో ఘోర అగ్నిప్రమాదం..

గోవా: గోవాలో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఉత్తర గోవాలోని అర్పోరా గ్రామంలో 'బర్చ్ బై రోమియో లేన్' బీచ్ ఉద్ద ఉన్న నైట్ క్లబ్‌లో శనివారం అర్ధరాత్రి సిలిండర్ పేలి 23 మంది మ ృతి చెందారు. మ ృతులంతా క్లబ్ సిబ్బందిగా గుర్తించారు. ఈ విషయాన్ని గోవా డీజీపీ అలోక్ కుమార్ ధ్రువీకరించారు. ప్రమాదం జరిగిన విషయం తెలియడంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ కుమార్ సావంత్, స్థానిక ఎమ్మెల్యే మైఖేల్ లోబో ఘటనాస్థలికి వెళ్లారు. చనిపోయిన వారిలో పర్యాటకులు ఎవరూ లేరని ఎమ్మెల్యే లోబో పేర్కొన్నారు. సిలిండర్ పేలుడు సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది, అత్యవసర బ ృందాలు ప్రమాదం చోటుచేసుకున్న ప్రాంతానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాయి. ప్రమాదంపై దర్యాప్తు జరపనున్నట్లు సీఎం పేర్కొన్నారు. మ ృతుల్లో కొంతమంది సజీవదహనమవగా, ఊపరాడక మరికొంత మంది చనిపోయారని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సీఎం ప్రమోద్ సావంత్ దిగ్రారేతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

## 'డీప్ ఫేక్' నియంత్రణకు ప్రైవేటు బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: ప్రస్తుతం క్రీడాకారులు, సినీస్టార్స్ వంటి సెలబ్రెటీలు ఎదు ర్కొం టున్న అతిపెద్ద సమస్య డీప్‌ఫేక్. క ృత్రిమమేధ (ఏఐ) రంగం నానాటికీ తన పరి ధుల్ని విస్త ృపరచుకుంటున్న వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకున్నది. డీప్ ఫేక్ నియంత్రణకు శనివారం లోక్‌సభలో ప్రైవేటు బిల్లు ప్రవేశ పెట్టింది. శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే ఈ బిల్లును ప్రవేశపెట్టారు. సోషల్ మీడియాలో డీప్ ఫేక్ కట్టడికి అవసరమైన న్యాయపరమైన నిబంధనలు రూపొందేందుకు ఈ బిల్లు ఉపకరిస్తుందని ఆయన తెలిపారు. ఎవరికి సంబంధించిన వీడియో రూపకల్పన చేయాలనుకున్నారో, కంటెంట్ క్రియే టర్ మున్ముందు ఆ వ్యక్తి నుంచి అనుమతి తీసుకావాల్సి ఉంటుందని తెలిపారు. దురుద్దేశంతో కంటెంట్ స ృష్టించినా, ఫార్వర్డ్ చేసి నా శిక్షలు పడాలన్నారు.

## త్వరలో బీజేపీ కొత్త చీఫ్!

మొదటి పేజి తరువాయి

సాగుతోంది. బీజేపీ జాతీయ అధ్య క్షుడి రేసులో ధర్మేంద్ర ప్రధాన్, కిషన్ రెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వీరితోపాటు మరికొందరు నేతల పేర్లు కూడా చక్కర్లు కొడుతున్నాయి. పలు దఫాలుగా వాయిదా.బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎవరనేదానిపై గత కొంతకాలంగా సందిగ్ధత కొనసాగుతోంది. 2020 నుంచి అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉంటూవస్తున్నారు. జాతీయ అధ్యక్షుడి నియామకం పలు దఫాలుగా వాయిదాపడుతూ వస్తోంది. లోక్‌సభ ఎన్నికలు, ఆతర్వాత పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో బీజేపీ అగ్రనాయకత్వం దీనిపై ఫోకస్ పెట్టలేదు. ఉప రాష్ట్రపతి ఎన్నికలు, బీహార్ శాసనసభ ఎన్నికలకు ముందే ప్రకటించాలనుకున్నారుఎన్నికల ముందు కొత్త అధ్యక్షుడి నియామకం ఎందుకని పునరాలోచించిన హైక మాండ్ ఆ నిర?యాన్ని వాయిదా వేసుకుంది. దీంతోనే జేపీ నడ్డా పదవీ కాలాన్ని పొడిగిస్తూ వస్తున్నారు. ఇటీవల బీహార్ ఎన్నికలు ముగియడం, అక్కడ ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించిన క్రమంలో ఇక నూతన జాతీయ అధ్యక్షుడి నియామకంపై ఢిల్లీ నాయకత్వం ఫోకస్ పెట్టినట్లుగా తెలుస్తోంది.దక్షిణాదిలో పాగాకోసం..ప్రస్తుతం దేశంలో ఏ రాష్ట్రంలో తక్ష ణం ఎన్నికలు లేకపోవడంతో నూతన అ ధ్యక్షుడి ప్రక్రియను పూర్తిచేసి వచ్చే ఏడాది (2026) మే, జూన్‌లో జరగబోయే ఎన్నికలకు సిద్ధమవ్వాలని పార్టీ భావిస్తోంది. ఈ రేసులో పలువురి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నా, దక్షిణాదినుంచి ముఖ్యంగా తెలంగాణ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడి రేసులో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేరు బలంగా వినిపిస్తోంది. రాబోయే కాలంలో దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో పార్టీని విస్తరించాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది.ఇక్కడ పాగా వేయాలంటే ఈ ప్రాంతం నుంచే జాతీయ అధ్యక్షుడిగా నియమిస్తే పార్టీకి బలం చేకూరుతుందని భావిస్తోంది. ఇందులో భాగంగానే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. కిషన్ రెడ్డికి పార్టీలో అపారమైన అనుభవం ఉంది. ఆయన భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షుడిగా, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నాలుగు సార్లు పనిచేసిన అనుభవం ఉంది. జనంలోనూ మంచి పేరుంది. అంతేకాకుండా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు సన్నిహితుడిగా, విశ్వసపాత్రుడిగా పేరు ఉండటం సానుకూల అంశాలు.నిర్మలా సీతారామన్ కూడా..ఒకవేళ మహిళలకు ఇవ్వాలనుకుంటే కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, దగ్గుబాటి పురందేశ్వరి, వనతి శ్రీనివాసన్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. వీరు కూడా దక్షణాది రాష్ట్రాలకు చెందిన మహిళలే. అయితే ఇప్పటివరకు బీజేజీ జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇవ్వలేదు. ఈసారి కూడా ఉండకపోవచ్చని పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న ధర్మేంద్ర ప్రధాన్.. ఈ పదవికి బలమైన పోటీదారుగా ఉన్నారుఆయన ఒడిశా రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఓబీసీ నేత కూడా. దేశవ్యాప్తంగా ఓబీసీ రిజర్వేషన్లు, కులగణన, జనగణనపై చర్చ జరుగుతోంది. ఆయనకు ఆర్‌ఎస్‌ఎస్‌తో, పార్టీ సంస్థాగత యంత్రాంగంతో బలమైన ఇటీవల ఒడిశాలో బీజేపీ అధికారంలోకి రావడంలో ఆయన పాత్ర కీలకమని పార్టీ హైకమాండ్ భావిస్తోందిఇదిలాఉంటే బీజేపీలో సాధారణంగా నూతన జాతీయ అధ్యక్షుడి ఎంపిక ఏకాభిప్రాయం ద్వారానే చేపడుతారు.

# పొంకనాలపోషిగాళ్లు వద్దు..

మొదటి పేజి తరువాయి

పాలనలో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సంపదను కేసీఆర్ కుటుంబీకులు దోచుకున్నారని ఆరోపించారు. మిగులు రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని ఆక్షేపించారు. శనివారం నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అధ్యక్షత ప్రజాపాలన విజయోత్సవ సభ జరిగింది. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి, రోడ్డు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మె ల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నా రు.ఈ సందరరేగా దేవరకొండలో సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, జూనియర్ కళాశాలలో స్టేడియం, వాకింగ్ ట్రాక్, బీఎన్ఆర్ కాలనీలో పార్క్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం శేరిపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ లో ప్రజలనుద్దేశించి సీఎం ప్రసగించారు. ఎస్సెల్బీసీ పనులపై వివక్ష.. నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్యల రూపుమాపేందుకు ఉమ్మడి రాష్ట్రంలో నాటి కాం గ్రెస్ ప్రభుత్వం ఎస్సెల్బీసీ ప్రాజెక్టును చేపట్టిందన్నారు. 2 వేల కోట్లతో పనులను ప్రారంభించి 30 కిలోమీటర్లు టన్నెల్ పూర్తి చేస్తే నల్లగొండ ప్రజలపై పగబట్టిన గత ప్రభుత్వం పెండింగ్ పనులు పూర్తి చేయకుండా పడావు పెట్టిందని ఆక్షేపించారు. ఎస్సెల్బీసీ సొరంగ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు 8 మంది చనిపోతే ఇక పనులు జరగవని మామా అల్లుళ్లు పైశాచిక ఆనందంతో డ్యాన్స్ చేశారని పరోక్షంగా మాజీ సీఎం, హరీశ్‌రావులను సీఎం విమర్శించారు. కేసీఆర్, హరీశ్‌రావు నాగార్జున సాగర్ , శ్రీశైలంలో బండ కట్టుకుని దూకినా ఎస్సెల్బీసీని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. డిండి ప్రాజెక్టు పూర్తి చేసి దేవరకొండ ప్రజల తాగు, సాగునీటి కష్టాలు తీరుస్తామన్నారు. రేషన్ కార్డు కూడా ఇవ్వలే..గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించిందని సీఎం విమర్శిం చారు. పేదలకు కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిమడ్డారు. ప్రజాప్రభుత్వం రాగానే ఈ పరిస్థితిని చక్కదిద్ది అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఒక్క దేవరకొండలోనే 14 వేల రేషన్ కార్డులు ఇచ్చామని రాష్ట్రంలోనే ఇది అత్యధికమని సీఎం గుర్తు చేశారు. రాష్ట్రంలో 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం పంపి ణీ చేసి పేదల ఆకలి తీరుస్తున్నామన్నారు. ప్రజాపాలనలో మంచి రోజులు.. కాంగ్రెస్ పాలనతో తెలంగాణ ప్రజలకు మంచి రోజులు వచ్చాయని సీఎం పేర్కొన్నారు. ప్రజా పాలనలో పేదలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బ స్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్న బియ్యం, రేషన్ కార్డు ఇలా ఎన్నో సంక్షేమాలు వచ్చాయన్నారు. రెండేళ్లలో నిరుద్యోగ యువతకు 61 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు.దేవరకొండకు వరాల జల్లు.. దేవరకొండలో దివంగత మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి చదువుకున్న పాఠశాలకు రూ. 6 కోట్ల నిధులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పట్టణంలో వేంకటే శ్వరస్వామి ఆలయాన్ని పూర్తి చేసే బాధ్యత తానే తీసుకుంటానని చెప్పారు. దేవరకొండలో నర్సిం గ్ కళాశాల నిర్మాణానికి వెంటనే అంచనాలు రూపొందించాలని సభా వేదికగా కలెక్టర్‌ను ఆదేశించారు. నియోజవర్గంలో రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక ద ృష్టి సారిస్తామన్నారు. ఈ నెలాఖరులోపు జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూ రి లక్ష్మణ్, మంత్రి సీతక్కను పంపి అన్ని ప నులకు అంచనాలు రూపొందించి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటా మన్నారు. మద్దిమగుడును మరింత అభివ ృద్ధి చేస్తాందేవరకొండ వెంటే ఉన్న నాగర్కర్నూల్ జిల్లా పదర మండలంలోని మద్దిమడుగు పుణ్యక్షేత్రాన్ని మరింత అభివ ృద్ధి చేస్తామని సీఎం తెలిపారు.సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేయిస్తామని పేర్కొ న్నారు. ఈ నెల 8, 9న మహేశ్వరంలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో తెలంగాణ అభివ ృద్ధి, సంక్షేమాలను ప్రపంచానికి కళ్లకు కట్టినట్లు చూపిస్తామన్నారు. రోల్ మోడల్ గా తెలంగాణ ధాన్యం ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. విద్య, వైద్యం, సాంకేతిక రంగాల్లో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. దేశానికి తెలంగాణను రోల్ మోడల్‌గ్గా నిలుపుతామన్నా రు. క్వార్టర్, హాఫ్, ఫుల్‌కో ఆశపడి స్థానిక ఎన్నికల్లో పొంకనాల పోషిగాళ్లకు ఓటెయొద్దని, మంచివారికి అవకాశం ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దేవరకొండ, నాగార్జున సాగర్, మిర్యాలగూడ, తుంగతుర్తి ఎమ్మెల్యే లు నేనావత్ బాలూనాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జైవీర్రెడ్డి, మందుల సామే ల్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొన్నారు.పేదలకు ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్సే..రాష్ట్రంలో పేదలందరికీ గూడు నిర్మించి ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సీఎం తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004 ు2014 వరకు మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి 25 లక్షల ఇండ్లు నిర్మించి ఇచ్చారని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్రూం ఇస్తానని దారుణంగా మోసగించిందని ఆరోపించారు. కేసీఆర్ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కొనసాగించి ఉంటే పదేండ్లలో 20 లక్షల ఇండ్లు నిర్మించే అవకాశముండేదని పేర్కొన్నారు.పేదల ఇంటికి రూ. 2 లక్షలు ఇవ్వని కేసీఆర్ తానుమాత్రం 2 వేల కోట్లతో ఇంటిని నిర్మించుకొని భోగాలు అనుభవించారని మండిపడ్డారు. ప్రజాప్రభుత్వంలో పేదల ఆత్మగౌరవం నిలిపేలా రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్లు వెల్లడించారు. రూ. 22, 500 కోట్లతో రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇండ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. చెంచులు, ఐటీడీఏ ప్రాంతాల్లో పేదలకు 25 వేల ఇండ్ల నిర్మాణానికి ప్రత్యేక జీఓ ఇచ్చినట్లు గుర్తు చేశారు. బీఆర్ఎస్‌కు కేటీఆరే గుదిబండ.. నలుగురు సర్పంచ్‌లు, వార్డులను కూర్చోబెట్టుకొని మాట్లాడే స్థితికి మాజీ సీఎం కేసీఆర్ చేరారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ అరాచకాలకు భయపడే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్ అధికారం ఊడగొట్టి పార్లమెంట్ ఎన్నికల్లో సున్నాచుట్టించారని ఎద్దేవా చేశారు. మొన్న రెఫరెండమ్ అని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు వెళ్తే బోరబండ దగ్గర ప్రజలు బండకేసి బాది బొందపెట్టారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీకి కేటీఆరే గుదిబండని ఆ బండ ఉన్నన్నాళ్లూ లక్ష పంట రుణమాఫీ చేస్తే వడ్డీకే సరిపోయిందన్నారు. రాష్ట్రంలోని 25 లక్షల 35 వేల మంది రైతులకు 20,614 కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేసిన ఘనత ప్రజాప్రభుత్వానిదేనని చెప్పారు. సాగుకు ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి 2004లోనే రూ.12,400 కోట్లతో రైతుల వ్యవసాయ మోటార్ల బిల్లులు మాఫీ చేశారని గుర్తు చేశారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ప్రముఖులు

న్యూఢిల్లీ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 70వ వర్ధంతిని పురస్కరించుకుని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం న్యూఢిల్లీలోని పార్లమెంట్‌లో మహాపరినిర్వాణ దివస్ ఆయనకు నివాళులర్పించారు. "మహాపరినిర్వాన్ దివస్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను స్మరించుకుంటూ ఆయన దార్శనిక నాయకత్వం, న్యాయం, సమానత్వం, రాజ్యాంగబద్ధత పట్ల అచంచల నిబద్ధత మన జాతీయ ప్రయాణానికి మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయి. మానవ గౌరవాన్ని నిలబెట్టడానికి, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడానికి ఆయన తరతరాలను ప్రేరేపించారు. విక్షిత్ భారత్‌ను నిర్మించే దిశగా మనం క ృషి చేస్తున్నప్పుడు ఆయన ఆదర్శాలు మన మార్గాన్ని వెలిగించాలని కోరుకుంటున్నాను" అని ప్రధాని మోదీ ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉపరాష్ట్రపతి సీపీ రాధాక ృష?న్, పీఎం నరేంద్ర మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించడంతో 70వ మహాపరినిర్వాణ్ దివస్ సంస్మరణ ప్రారంభమైంది. "అంబేద్కర్ జీ ఒక ఐకాన్. ఆయన మొత్తం దేశానికి ఒక మార్గాన్ని చూపించారు. ఆయన మనకు రాజ్యాంగాన్ని ఇచ్చారు. కాబట్టి, మేము ఆయనను గుర్తుంచుకుంటాము. ఆయన ఆలోచనలను, రాజ్యాంగాన్ని రక్షిస్తాము. ప్రతి భారతీయుడి రాజ్యాంగం ముప్పులో ఉంది. మేము దానిని రక్షిస్తాము, పౌరులు దానిని రక్షిస్తారు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# కేంద్రం కన్నెర

మొదటి పేజి తరువాయి

రాత్రి 8:00 గంటలలోపు ప్రయాణికులకు సంబంధించి టిక్కెట్ సొమ్మును రీఫండ్ చేయాలని ఇండిగో సంస్థను ఆదేశించింది. ఆదేశాలు పాటించకపోయినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠి న చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.సీఈవోపై చర్యలు?ఇండిగో సంస్థ వైఫల్యాలను కేంద్ర ప్రభు త్వం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తున్నది. దీనిలో భాగంగానే త్వరలో సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్‌ను ఆ బాధ్యతల నుంచి త ప్పించాలని ఇండిగో బోర్డుకు ఆదేశాలు జా రీ చేసే అవకాశాలున్నాయి. డీజీసీఏ ఈ క్రమంలోనే సీఈవోకు నోటీసులు జారీ చేసింది. వైఫల్యాలపై 24 గంటలలోపు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అలాగే సంస్థ కు భారీగా జరిమానా విధించే దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు సమాచారం. దీనిలో భాగంగానే ఇప్పటికే కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వశాఖ ఇప్పటికే సంస్థ బోర్డు సభ్యులతో చర్చించినట్లు తెలిసింది. 'జీరో ఇన్‌కన్వీనియన్స్ పాలసీ' అమలు చేయాలని తేల్చిచెప్పింది. పీఎం మోదీ ఆరాఇండిగో సంక్షోభంపై స్వయంగా ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) రంగంలోకి దిగింది. విమాన సర్వీసుల అంతరాయంపై ప్రధాని మోదీ సైతం ఆరా తీశారు. ఈమేరకు పీఎంవో అధికారులు ఎప్పటికప్పుడు ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్‌తో చర్చలు జరుపుతున్నారు. పరిస్థితులు పూర్తిగా చేతుల్లోకి వచ్చేందుకు మరో 10 రోజుల సమ యం పడుతుందని సీఈవో వారికి బదులిచ్చినట్లు తెలిసింది. ఉన్నతస్థాయి విచారణకు ఆదేశంఇండిగో విమాన సర్వీసుల అంతరాయం పై కేంద్రం ఇప్పటికే ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. అందుకు నలుగురు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసింది. బ ృందంలో డీజీసీఏ జాయింట్ డైరెక్టర్ సం జయ్ కే బ్రహ్మనే, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అమిత్ గుప్తా, సీనియర్ ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ కెప్టెన్ కపిల్ మాన్‌గ్లిక్, ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్ లోకేశ్ రాంపాల్ కూడా ఉన్నారు89 రైళ్లకు 200 అదనపు బోగీలఇండిగో విమాన సేవల అంతరాయం కారణంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నది. దీనిలో భాగంగానే దేశవ్యాప్తంగా 89 రైళ్లకు సంబంధించి 200కి పైగా కోచ్‌లు అదనంగా పెంచింది. ఇప్పటికే కొన్ని రైళ్లు అదనపు కోచ్‌లతో ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి.శంషాబాద్ పరిధిలో 89 సర్వీసులు రద్దుహైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయ పరిధిలో వరుసగా ఐదోరోజు కూడా ఇం డిగో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. శనివారం హైదరాబాద్‌కు రావాల్సిన 26 విమానాలు, హైదరాబాద్ నుంచి ఇతర చోట్లకు వెళ్లాల్సిన 43 విమానాలు రద్దయ్యాయి. అలాగే విశాఖపట్నంలోని విమ నాశ్రయం నుంచి తొమ్మిది విమాన సర్వీసులు రద్దయ్యాయిసుప్రీంకోర్టుకు చేరిన వివాదంఇండిగో విమాన సర్వీసులకు టికెట్లు బుక్ చేసుకుని ప్రయాణికులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ విషయంలో జోక్యం చేసు కోవాలని కోరుతూ సుప్రీం కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. ఈ అంశంపై వెంటనే అత్యున్నత న్యాయస్థానం స్పందించి స్టేటస్ రిపోర్టు సమర్పించేలా పౌ ర విమానయాన మంత్రిత్వశాఖతోపాటు డీజీసీఏకు కోర్టు ఆదేశాలివ్వాలని పిటిషనర్ అభ్యర్థించారు. విచారణ కోసం ప్రత్యేక బెం చ్ కేటాయించాలని కోరారు. నిర్లక్ష్యంగా సమాధానాలవిమాన సర్వీసుల రద్దు అంశంపై చెన్నై విమానాశ్రయంలో ఇండిగో సిబ్బందిని ప్రశ్నిస్తే, నిర్లక్ష్యంగా సమాధానాలు చెప్తున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లపైనా స్పష్టత ఇవ్వడం లేదు. కానీ, డిస్‌ప్లే బోర్డులపై యథాతథంగా విమాన సర్వీసులు నడుస్తున్నట్లు సూచికలు వెల్లడిస్తున్నాయి. ఏం జరు గుతుందో తెలియక మేం తెల్లమొహం వేశాం..' అని ఓ మహిళా ప్రయాణి కురాలు వాపోయింది. ఇలా సర్వీసుల రద్దుపై ఎక్కడి కక్కడ ప్రయాణికులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. 'మానాన్న తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. నేను చికిత్స చేయించేందుకు ఢిల్లీ తీసు కెళ్తున్నాను. ఇంతలోనే విమాన సర్వీసు రద్దయింది. అని ఓ యువకుడి ఆవేదన వ్యక్తం చేశాడుఉద్యోగం తీసేయొద్దని చెప్పండిఇండిగో విమాన సర్వీసుల రద్దు పై ఓ ప్రైవేటు ఉద్యోగి 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ.. 'నేను అర్జెంట్‌గా ఆఫీసుకు వెళ్లి బాస్‌ను కలవాల్సి ఉంది. విమాన సర్వీస్ రద్దు కావడంతో నేను చేరుకోలేకపోతున్నాను. దయచేసి మా బాస్‌కు చెప్పండి.. నన్ను ఉద్యోగం నుం చి తొలగించొద్దని' అంటూ భావోద్వేగానికి గురవుతూ వేడుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిందివిదేశీయురాలి ఆగ్రహం.. వీడియో వైరల్‌తన స్వస్థలానికి వెళ్లేందుకు ఢిల్లీ విమానాశ్రయానికి వచ్చిన ఓ ఆఫ్రికన్ ప్రయాణికురాలికి విమాన సర్వీ స్ రద్దయిందని తెలిసింది. దీంతో ఆమె కోపం కట్టలు తెం చుకున్నది. విమానాశ్రయ సిబ్బందిపై విరుచుకుపడింది. తాను వెళ్లాల్సిన విమానం ఎందుకు రద్దయిందో చెప్పాలంటూ బల్లా ఎక్కి నించొని నిలదీ సింది. ఆమె తీరు చూసిన విమానాశ్రయ సిబ్బంది చేతులెత్తేశారు. ఏం చేయలేక ఆమెను చూస్తుండిపోయారు.

## గ్లోబల్ సమ్మిట్ ఆర్థిక సదస్సు

మొదటి పేజి తరువాయి

నాటికి తెలంగాణ త్రీ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించడమే లక్ష్యంగా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. శనివారం మంత్రులు శ్రీధర్‌బాబు, మహ్మద్ అజాహరుద్దీన్‌తో కలిసి డిప్యూటీ సీఎం మీడియా సమావేశంలో మాట్లాడారు.నీతి అయోగ్, ఐఎస్బీ -హైదరాబాద్ సలహాలు సూచనలతో విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్టు పేర్కొన్నారు. ఈనెల 8న మధ్యాహ్నం 1:30 గంటలకు తెలంగాణ గ్లోబెల్ రైజింగ్- 2025 సమ్మిట్‌ను రాష్ట్ర గవర్నర్ జిష? దేవ్ వర్మ ప్రారంభిస్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మొత్తం క్యాబినెట్ అంతా కలిసి ఆలోచనలు చేసి విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాయ స్థాయిలో పేరొందిన ఎకనమిస్టులు ప్రసంగిస్తారని ఉప ముఖ్యమంత్రి తెలిపారుకార్యక్రమంలో మొదటి రోజు 8న అభిజిత్ బెనర్జీ, ట్రంప్ డైరెక్టర్ ఆఫ్ ట్రంప్ -మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ నుంచి ఎరిక్ స్వేడర్, శ్రీధర్‌బాబు, కరా?టక డిప్యూటీ సీఎం డీ కె శివకుమార్, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, కిరణ్ మజుందార్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర డిప్యూటీ సీఎంగా తాను కూడా ప్రసంగించనున్నట్టు వివరించారు. సమ్మిట్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మధ్యాహ్నం 2.30 నిమిషాలకు కీలక ప్రసంగం చేస్తారని ఆయన చెప్పారు.శాఖల వారీగా ప్రత్యేక సెషన్స్ గ్లోబల్ సమ్మిట్‌లో పలు శాఖలకు సంబంధించిన సెషన్స్ ఉంటాయని చెప్పా రు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 వరకు సెషన్స్ ప్రారంభమవుతాయని, సెషన్‌లో అంశాలకు సంబంధించిన శాఖ మంత్రి, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు, నిషా?తులు పాల్గొంటారని తెలిపారు. 9వ తేదీ కూడా ఇలాగే సెషన్స్ ఉంటాయని, ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు మొదలై సాయం త్రం 6 గంటలకు ముగుస్తాయని వివరించారుతెలం గాణ రైజింగ్ గ్లోబెల్ సమ్మిట్‌లో 6 ఖండాల్లోని 44 దేశాల నుం చి 154 మంది ప్రతినిధులు పాల్గొంటు న్నట్లు తెలిపారు. ఒక్క అమెరికా నుంచే 46 మంది ప్రతినిధులు ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబెల్ సమ్మిట్ -2025 అనేది ప్రత్యేక సమ్మిట్ అని, ఇన్వెస్టర్లు రాష్ట్రానికి రావాలన్న సదుద్దేశంతో చేస్తున్నట్లు వివరించారుఈ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్‌కు సంబంధించినదిగా ఆయన అభివరి?ం చారు. ఈ ఎకనమిక్ సమ్మిట్ రాష్ట్ర ప్రయోజనాలకు ఎతంగానో ఉపయోగ పడుతుం దగన్నారు. ఎవరి స్థాయిలో వాళు సమ్మిట్ సక్సెస్‌కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఎయిర్ లైన్స్ సమస్యకు వెసులుబాటు కలుగుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ముఖ్యమైన వారికి ఇబ్బంది తలెత్తితే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

### 10 నుంచి భారత్,

## అమెరికా వాణిజ్య చర్చలు

న్యూఢిల్లీ : భారత్, అమెరికా మధ్య డిసెంబర్ 10 నుంచి వాణిజ్య ఒప్పంద చర్చలు జరగనున్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీలో మూడు రోజుల పాటు సాగే ఈ చర్చల్లో మొదటి విడత ఒప్పందంపై ప్రధానంగా ద ృష్టి సారించే అవకాశాలున్నాయి. ఈ చర్చలకు అమెరికా తరఫున హాజరవుతున్న బృందంలో డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్ రిక్ స్విట్జర్ పాల్గొననున్నారు. భారత ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ఆరు విడతలుగా సమావేశాలు జరిగాయి. అయినా పెద్ద ప్రయోజనం లేకుండా పోయింది.ప్రస్తుత ఏడాదిలోనే అమెరికాతో తొలి దశ వాణిజ్య ఒప్పందం జరగొచ్చని ఇటీవల వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ వెల్లడించారు. పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందం దిశగా మరో విడత చర్చలు జరుపుతామని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోంది

**ఎర్ర'బల్లి' దయాకర్ రావు నీకు సినిమాల మీద ఉన్న సోకు ప్రజల మీద లేకనే ఐదేళ్లు అభివృధి చేయలే**

**మనవరాలి వయస్సు ఉన్న అమ్మాయి మీద ఓడిపోయి చిన్న మెదడు చితికి అన్ని పిచ్చి పిచ్చి మాటలు కూస్తున్నావు తస్మాత్ జాగ్రత్త ఎర్ర బల్లి**

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సర్పంచ్ గా ఉంటేనే గ్రామ అభివృద్ధికి ఎక్కువ నిధులు వస్తాయి**

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి**

వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 06,తరంగాలు : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మండల పరిధిలోని రాంధాన్ తండా, ల్యాబర్తి, వెంకట్రావుపల్లె, కట్ర్యాల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివ ృద్ధి, సంక్షేమ



పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ ృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా, గ్రామానికి గోదావరి జలాలు రావాలన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామం అభివ ృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివ ృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు,



ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళ చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివ ృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివ ృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివ ృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారుఎర్ర'బల్లి' దయాకర్ రావు నీకు సినిమాల మీద ఉన్న సోకు ప్రజల మీద లేకనే ఐదేళ్లు అభివ ృధి చేయలే మనవరాలి వయస్సు ఉన్న అమ్మాయి మీద ఓడిపోయి చిన్న మెదడు చితికి అన్ని పిచ్చి పిచ్చి మాటలు కూస్తున్నావు తస్మాత్ జాగ్రత్త ఎర్ర బల్లి' ప్రజలు బుద్ధి చెప్పిన కూడా సిగ్గు లేకుండా ఇంకా మా సీఎం రేవంత్ రెడ్డి మీద పిచ్చి కూతలు చూస్తున్నావు మేము కాదు ప్రజలే నీ నాలుక చీరేస్తారు. మనవరాలి వయస్సు ఉన్న అమ్మాయి మీద ఓడిపోయి చిన్న మెదడు చితికి అన్ని పిచ్చి పిచ్చి మాటలు కూస్తున్నావు తస్మాత్ జాగ్రత్త ఎర్ర బల్లి' అని హెచ్చరించారుఈ సందరరేగా రాంధాన్ తండా సర్పంచ్ అభ్యర్థి దేవేందర్, ల్యాబర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థి సంధ్య, వెంకట్రావుపల్లె గ్రామ సర్పంచ్ అభ్యర్థి కుల్లా పావని - యకాంతం, కట్ర్యాల గ్రామ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుల్తాన్ దర్గమ్మ గుర్తుల మీద ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే నాగరాజు గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షులు ఎద్దు సత్య నారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట మండల యూత్ కాగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్,ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



## జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలు

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ఏకగ్రీవం జరిగిన గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ అమలు**

వరంగల్ ప్రతినిధి,6 డిసెంబర్, తరంగాలు:జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందనిజిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున, చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీల్లోను ఎన్నికల కోడ్ యథాతదంగా అమల్లోనే ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరి దశ ఎన్నికల ప్రక్రియ పుర్రియ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించవద్దని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా ఉండేలా ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నాయకులు, అలాగే ప్రజలు ఎంసీసీ నిబంధనలు పూర్తిగా పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు




**పట్ల వెంకన్న కుటుంబానికి కొండా**

## సురేష్,నర్రా అశోక్‌ల పరామర్శ



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్. 06, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ దన్నసరి గ్రామానికి చెందిన పట్ల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు దన్నసరి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్ అనంతరం వారి కుటుంబానికి సురేష్ 50 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది.అదేవిధంగా సీనియర్ నాయకులు నర్రా అశోక్ 25 కేజీల బియ్యాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్ల యాదగిరి,నర్రా కుటుంబరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల సుమన్,జంపాల యాకాంబరం,లింగాల ప్రవీణ్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొండేటి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



వరంగల్ టౌన్ డిసెంబర్.05, తరంగాలు:సమ సమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా గ్రేటర్ వరంగల్ తూర్పు మాజీ ఎమ్ ఎల్ ఏ నన్నపనేని నరేందర్ ఆదేశాల మేరకు కాశీబుగ్గ 20వ డివిజన్ బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించారు. డివిజన్ 19వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు పవన్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి విచ్చేసి బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి కాశిబుగ్గ జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందరరేగా బయ్య స్వామి మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకోవడానికి రాజ్యాంగంలో బాబాసాహెబ్ చొరవతో ఏర్పాటుచేసిన ఆర్టికల్ 3 ఎంతగానో దోహదపడిందన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన బాటలోనే పదియెండ్ల బీఆర్ఎస్ పాలన సాగిందని చెప్పారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా.. నూతన తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి రాజ్యంగ నిర్మాత పేరు పెట్టి కేసీఆర్ అంబేద్కర్ కి సమున్నత గౌరవం కల్పించారని వెల్లడిం చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా అంబేద్కర్ ఆశయాల సాధనకు పునరంకితమవుదామన్నారు. ఈ కార్యక్రమంలో శేషు కలివేలు అభిలాష్,లడ్డు, కట్కూరి సాయి, పెండ్యాల శివ, రంగు శ్రీధర్, సాయి వర్ధన్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పితామహుడు బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు

పర్వతగిరి,తరంగాలు (డిసెంబర్ 6): రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 59వ వర్ధంతిని పురస్కరించుకొని,మండల కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్ల బడుగు బలహీన వర్గాలు,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు ఆర్థిక, విద్య, రాజకీయ రంగాలలో అభివ ృద్ధి చెందుతున్నారని అన్నారు.భారత రాజ్యాంగం మూలంగా జరగబోయే పంచాయితీ ఎన్నికల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అవకాశం దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కూసం



రామచందర్,పర్వతగిరి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చీదురు శంకర్,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాసాని సువార్త,మాజీ ఎంపీటీసీలు బొట్ల మహేంద్ర,మహ్మద్ అలీ, బొట్ల వీరస్వామి, బొట్ల కనకరాజు, బొట్ల వెంకన్న,చీదురు మల్లేష్,చీదురు బాబు, జంగ సాంబయ్య మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం





పర్వతగిరి,తరంగాలు (డిసెంబర్ 6): సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారద, అదనపు కలెక్టర్ శ్రీమతి సంధ్య రాణి,జెడ్పీసీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవో, మండల స్పెషల్ ఆఫీసర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందరరేగా కలెక్టర్ గారు మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు అత్యంత బాధ్యతతో పనిచేయాలని,ఎన్నికల ప్రక్రియలో పక్షపాతం లేకుండా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిబంధనలు,బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, ఓటర్లకు సరైన మార్గదర్శనం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో అందించిన సూచనలను కచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ శ్రీమతి సంధ్య రాణి



మాట్లాడుతూ..పోలింగ్ రోజు ఎదురయ్యే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని,ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరిస్తే ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్, ఎమ్మార్వో వెంకట స్వామి, ఎంపీఓ శేషు,మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి,ఎన్నికల శాఖ అధికారులు,మాస్టర్ ట్రైనర్లు మరియు ప్రీసైడింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు

## కోక్యాతండ పంచాయతీ ఏకగ్రీవం..

**- సర్పంచ్ గా హలావత్ వీరయ్య**



పాలేరు ఆర్సీ, 06డిసెంబర్ (తరంగాలు): కూసుమంచి మండలంలోని కోక్యతండా గ్రామపంచాయతీ ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి హలావత్ వీరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో సర్పంచ్ స్థానానికి మొత్తం 8మంది నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ, శనివారం వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు సమావేశమై వీరయ్యతో పాటు 6వార్డులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామంలో ఏలోటు లేకుండా పరిపాలన కొనసాగిస్తానని ఈ సందరరేగా సర్పంచ్ వీరయ్య పేర్కొన్నారు

## ప్రజల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

హనుమకొండ టౌన్, 06డిసెంబర్ (తరంగాలు): హనుమకొండ పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లో పార్టీలకు అతీతంగా చరిత్రలో నిలిచే విధంగా అభివ ృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ అభివ ృద్ధిలో భాగంగా గురువారం 4వ డివిజన్ అక్షర కాలనీ, యాదవ నగర్, 9వ డివిజన్ గణేష్ నగర్ లలో సూమరు రూ.1.20 కోట్లతో సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ లు, పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా వార్డులలో స్థానిక ప్రజలతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించారుచాలా కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించిన సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నీ అడిగిన వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం చర్యలు తీసుకోవడం జరుగు తుందని అన్నారుప్రతి డివిజన్లలో విశేష ఆదరణ కనిపిస్తుందని అన్నారు. చేశానని, జిడబ్ల్యుఎంసి పరిధిలో గతంలోకంటే మెరుగైన సౌకర్యాలు, సంక్షేమాలు, అభివ ృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
ఆదివారం 7 డిసెంబర్ 2025

# గ్రామాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించండి..

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 6, తరంగాలు:పార్టీకి వెన్నంటి నిలబడిన నాయకుల గెలుపు కోసం గ్రామ గ్రామాన ఎమ్మెల్యే మురళీనాయక్-డీసీసీ అధ్యక్షురాలు భూక్య ఉమ-మురళీనాయక్ ప్రచారం..రాష్ట్రంలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం కష్టపడి పనిచేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, డీసీసీ అధ్యక్షురాలు భూక్య ఉమ-మురళీనాయక్ లు సూచించారు.మహబూబాబాద్ డీసీసీ ప్రెసిడెంట్గాఎన్నికైన భూక్య ఉమ-మురళీనాయక్ తొలి స్థానిక ఎన్నికల ప్రచారం కావడంతో కాంగ్రెస్ నాయకులతో పాటు కార్యకర్తలతో కలిసిమెలిసి వారితో ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భూక్య ఉమ-మురళీనాయక్ ను బొకే లు, శాలువలతో ఘనంగా సన్మానించారు.. శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ





బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపులకై ప్రచారం చేస్తూ మాట్లాడారు.. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమిష్టి క ృషితో సత్తా చాటేందుకు సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. పార్టీకి వెన్నంటి నిలబడి నా ఎమ్మెల్యే ఎన్నికల్లో నా గెలుపు కోసం గ్రామ గ్రామాన తిరిగి నన్ను గెలిపించిన నా నాయకుల గెలుపుకోసం నేను మీకు అండగా ఉండి గెలిపించుకుంటా.. అని అన్నారు. అన్నారం, ధర్మారం తండా, తాళ్లపూసపల్లి, గాంధీనగర్, కాల్వల, సప్పిడిగుట్ట తండా, దౌర్యతండా, మహమూద్ పట్నం, భూక్యారం తండా, వెంకటగిరి, ఇంటికన్నె, కాట్రపల్లి, భవానిగడ్డ తండా, అర్పణపల్లి, ఉప్పరపల్లి, బిచ్చనాయక్ తండ, రంగాపురం, సర్వపురం, బోడామంచ తండా, బేరువాడ, మర్రి తండా,నర్సింహులగూడెం, పెనుగొండ గ్రామపంచాయతీలలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 6,(తరంగాలు): మండలం ఉప్పుగల్, జఫర్ గడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గత ఎమ్మెల్యే ఎం చేశాడో మనందరికీ తెలుసు అని నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గ అభివ ృద్ధికి 1400 కోట్లు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. నాకు వేరే వ్యాపకాలు ఏమి లేవని ప్రతీ నిత్యం ఏ గ్రామానికి ఎం కావాలి, ఏ మండలానికి ఎం కావాలనే ఆలోచిస్తానని తెలిపారు. గీకుడు, నాకుడు లాంటి అలవాట్లు నాకు లేవని అన్నారు. గ్రామం అభివ ృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా 3ఏళ్ళు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివ ృద్ధిని ద ృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఆలోచించకుండా ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడాల్సి వస్తుందని, ఇతర పార్టీల వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివ ృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివ ృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివ ృద్ధి మన చేతుల్లోనే ఉందని కావున పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర



అని కొనియాడారు. సన్నాలకు 500రూపాయల బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ ృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా, గ్రామానికి గోదావరి జలాలు రావాలన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఉప్పుగల్ గ్రామాన్ని అభివ ృద్ధి చేసే బాధ్యత నాది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొడారి సాంబరాజుని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ఉప్పుగల్ గ్రామాన్ని అన్ని విధాలా అభివ ృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఉప్పుగల్ గ్రామం రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం, మొదటి నుండి రాజకీయంగా నాకు అండగా ఉంటున్న గ్రామం అని తెలిపారు. ఉప్పుగల్ గ్రామంలో ఇప్పటికే 47 లక్షలతో పలు అభివ ృద్ధి పనులు చేసుకున్నామని, 42 ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్నామని తెలిపారు. రెండవ విడతలో మరో 100ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని అన్నారు. కొడారి సాంబరాజును గెలిపిస్తే మూడు నెలల్లో గ్రామ పంచాయతీ కార్యాలయం, ఆరు నెలల్లో దుర్గమ్మ ఆలయ నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. జఫర్ గడ్ రూపురేఖలు మారుస్తా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అన్నబోయిన బిక్షపతిని సర్పంచ్ గా గెలిపిస్తే జఫర్ గడ్ మండల కేంద్రం రూపురేఖలు మారుస్తానని అన్నారు. జఫర్గడ్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా మారుస్తానని అలాగే జఫర్ గడ్ నుండి జనగామ కు నేరుగా వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. జఫర్గడ్ కు రెండో విడతలో 100ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని అన్నారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే జఫర్ గడ్ ఆగం అవుతుందని అందుకే జఫర్ గడ్ లో కాంగ్రెస్ అభ్యర్థి సర్పంచ్ గా గెలిస్తే మరింత సమన్వయంతో పని చేయగలుగుతామని తెలిపారు. జఫర్ గడ్ లో లక్ష్మి నరసింహ స్వామి ఆలయం అభివ ృద్ధి చెందాలి అంటే, జఫర్గడ్ రోడ్డు నాలుగు లైన్ల రహదారి కావాలంటే, జఫర్ గడ్ పెద్ద చెరువు రిజర్వాయర్ కావాలంటే, జనగామకు నేరుగా రోడ్డు నిర్మాణం జరగాలంటే, మొత్తంగా జఫర్ గడ్ బాగుపడాలి అంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అన్నబోయిన బిక్షపతి ని భారీ మెజారిటీతో గెలిపించాలాని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య,ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ ఆలోచన విధానాలే
# సమ సమాజ స్థాపనకు పునాదులు



వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 6,(తరంగాలు) శంభుని పేట, రంగశాయి పేట జంక్షన్ లో అంబేద్కర్ చిత్ర పటానికి ప్రముఖ కవులు కళాకారులు బహుజన ఉద్యమకారుల ఆధ్వ ర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సభా కార్య క్రమం ఘనంగా నిర్వహించబడింది.స్థానిక ప్రజా కళాకారుడు అంబేద్కర్ ఆలోచనపరుడు బొడ్డు కుమారస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గద్దల కుమారస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన రాజ్యాంగ హక్కులు,చట్టపరమైన న్యాయ పరమైన మహిళ హక్కులు,విద్య హక్కులు సాధించబడ్డ సమా జంలో ప్రతి ఒక్కరం అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా జీవించాలని అన్నారు.ప్రముఖ అంబేద్కర్ వాదులు పోలేపాక యాదగిరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతిన బూని పని చేయాలని అన్నారు.స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి మాట్లాడుతూ మనువాదుల కుట్రలు అనేక%శీ% రాజ్యాంగాన్ని ఖూనీ చేసే విధంగా ఉన్నాయని దుయ్యపట్టారు.అంబెద్కర్ సూచించిన అడుగుజాడలో దళితులు పేద వర్గాలు బహుజన రాజ్యాధికారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పూలే సామాజిక న్యాయ వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కేడల ప్రసాద్,డాక్టర్ తాంద్ర ఈశ్వర్,సలావుద్దీన్, అంబేద్కర్ వాదులు విలాసాగరం సురేందర్ గౌడ్, ఉసిల్ల కుమార్,సింగారపు రాజ్ కుమార్,తరగల ప్రసాద్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. కార్యక్రమంలో బి.కె గాయకుడు సింగర్ రమక్క ఆలపించిన గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గుండు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కి
# నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు



వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 6,(తరంగాలు)వరంగల్ తూర్పు నియోజకవర్గం బీజేపీ దేశాయిపేట మండలం 12వ డివిజన్ లోని భారత రాజ్యాంగ రూపకర్త,భారతరత్నడాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా వారి విగ్రహానికి పుష్పాం జలి ఘటించి ఘన నివాళులు అర్పించిన బీజేపీ జిల్లా మండల నాయకులు,మండల ఉపాధ్యక్షులు జన్ను సుబ్రహ్మణ్యం బికె రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిదుగా జిల్లా నాయకులు కొంతం సంగీత్,జిల్లా చేనేత సెల్ కన్వీనర్,ముంద్రాతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.కొంతం సంగీత్ కార్యక్రమాన్ని ఉద్దేశిం చి మాట్లాడుతూ..దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి..కృషి చేసిన మహనీయులు,భారత రాజ్యాంగ రూపకర్త,సమానత్వం మరియు సోదరభావంపై..ఆధారపడిన బలమైన భారతదేశానికి పునాది వేస్తూ,బాబాసాహెబ్ జాతీయ జీవితంలోని ప్రతి అంశంపై చెరగని ముద్ర వేశారనీ,సముద్రం అంత విశాలమైన ఆయన వ్యక్తిత్వం,హిమాలయాలంత ఎతైనా ఆయన క ృషి..ప్రతి పౌరుడికి ఆదర్శం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మండల కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ గుప్తా,మండల కన్వీనర్ కందకట్ల మల్లికార్జున్,మండల ఉపాధ్యక్షులు తాళ్లూరి వినోద్ కుమార్,భూత్ అధ్యక్షులు నరేందర్,స్థానిక నాయకులు అశోక్,గువ్వల మధు,దస్తగిరి,సారయ్య, కందికట్ల.వసంత్ మరియు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆలోచనలు అధ్యయనం చేద్దాం

## సి కే ఎం ఆసుపత్రి లో అంబేద్కర్ కు ఘన నివాళులు



వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 6,(తరంగాలు)శనివారం రోజు సీకేఎం హాస్పిటల్ గుట్ట కింద ఉదయం 11 గంటల సమయంలో ప్రముఖ కవులు కళాకారుల బహుజన ఉద్యమకారుల ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.అంబేద్కర్ ఆలోచనపరుడు తొలి తరం మాదిగ దండోరా ఉద్యమ నేత పోలేపాక యాదగిరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ అధ్యక్షతనకార్యక్రమాల్లో. మెడికల్ ఆఫీసర్ ముఖ్యఅతిథిగా సికేఎం హాస్పిటల్ ఆర్ ఎం ఓ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మందా స ృజన్ కుమార్ పాల్గొని ఈ క్రింది విధంగా మాట్లాడారుప్రపంచ విజ్ఞాన ఘని బాబాసాహెబ్ అంబేద్కర్ బహుజన ప్రజానీకానికి అందించిన విద్యా విప్లవం సామాజిక మార్పుకు పునాది అని తెలియజేసినారు.అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అలవర్చుకున్న అధికారులు,ఆఫీసర్లు, పేద ప్రజలకు చేయూతని అందించే విధంగా కొనసాగడమే బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఇచ్చే నిజమైన నివాళ్లను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నలగంటి రత్నమాల మహిళ నాయకురాలు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం పోరాడి అనేక హక్కులు సాధించి పెట్టిన బాబాసాహెబ్ అంబేద్కర్ పట్టుదల ఖుషిని వెలకట్టలేనిదని కొనియాడినారు.మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక వ్యవస్థాపక నాయకులు కెడల ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన హక్కులు సాధించడమే మన ధ్యేయమని చాటినారు నేటి బాలులే రేపటి పౌరులు అనే విధంగా సమావేశానికి హాజరైన నర్సింగ్ స్కూల్ స్టూడెంట్స్ ను ఉద్దేశిస్తూ మహిళ హక్కులు మానవ హక్కులు విద్య హక్కులు ఉపాధి హక్కులతో పాటు వైద్య వ ృత్తిరంగంలో భాగంలో ముందుగా ఉండి సేవలందించాలని తెలియజేశారు రోగులకు మంచి సేవలందించాలని కోరారు.ఈ కార్యక్రమంలోహెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అబ్దుల్లా బాబా మహమ్మద్ అలీ వైద్య అధికారి సాంబరాజు సీనియర్ అసిస్టెంట్ ఇమ్మడి సురేష్ జూనియర్ అసిస్టెంట్ ల్యాదల్ల సురేష్,ఏఎన్ఎం మమత,హెచ్.వీటి శోభారాణి ఎలక్ట్రిషన్ దేవేందర్ నాతోపాటు ప్రముఖ నాయకులు అంబేద్కర్ వాదులు గద్దల కుమారస్వామి తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు జన్ను ఆశీర్వాదం అంబేద్కర్ వాదులు డి పి ఆర్ ఛానల్ సీఈవో డక్కా ప్రభాకర్ బోటు కాల రమేష్ గుండు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు లింగాల ఇమ్మానియేల్ బొడ్డు కుమారస్వామి బి కే కళాకారులు ఆలపించిన గీతాలు ఎంతగానో పాల్గొన్న సిబ్బందిని ఉత్తేజపరిచాయ్

# నామినేషన్ కేంద్రాల పరిశీలన



కాటారం, డిసెంబర్ 2 (విజయక్రాంతి) : గ్రామపంచాయతీలకు జరగనున్న ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ కేంద్రాలను మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి మంగళవారం పరిశీలించారు. మండలంలోని గ్రామపంచాయతీలలో సర్పంచులకు, వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేస్తున్నది. ఈ నేపథ్యంలో మండలంలో క్లస్టర్లుగా విభజించి, ఆయా గ్రామ పంచాయతీల పాలకవర్గాలకు పోటీ చేయదలచుకున్న అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.కేంద్రాలలో విద్యుత్తు, మంచినీటి సదుపాయాలను కల్పించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బుధవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ మేరకు ఎన్నికల సామాగ్రిని ఆయా క్లస్టర్లకు పంపిణీ చేశారు. సమన్వయ సమావేశంలో మండల తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ వీరస్వామి, ఆర్వోలు, ఏపీవోలు, కార్యదర్శులుపాల్గొన్నారు.

# దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా, బిఆర్ అంబేద్కర్


బేడ బుడగ జంగాల అధ్యక్షుడు కళ్యాణ వెంకటయ్య



కల్వకుర్తి. డిసెంబర్ 06. తరంగాలు ప్రతినిధి.నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తా లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన బేడ బుడగ జంగాల అధ్యక్షుడు కళ్యాణం వెంకటయ్య మాట్లాడుతూ భారతదేశానికిమహోన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డా, బిఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ అడ్వైజ్ మెంబర్



చిత్తారి శ్రీనివాసులు. కొండపల్లి వెంకటయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి 2 నిమిషాలు మౌనం పాటించడం జరిగిందని వారు అన్నారు.ఈ సందర్భంగా బేడ బుడగ జంగాల అధ్యక్షుడు కళ్యాణం వెంకటయ్య మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన భారత దేశానికి రాజ్యాంగం అందించారని, మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా విశిష్ట సేవలు అందించారని తెలిపారు.సంఘసంస్కర్తగాఅంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేశారని, న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా ఎన్నో పదవులలో దేశానికి సేవలు అందించారని తెలిపారు. దేశానికి విశేష సేవలు అందించినందుకు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతోగౌరవించుకోవడం జరిగిందని, దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల ఉపాధ్యక్షుడు గణేష్. మాజీ కౌన్సిలర్ పద్మ చిన్న. బేడ బుడగ జంగాల ముఖ్య సలహాదారుడు కొండపల్లి వెంకటయ్య. మాలమహానాడు అధ్యక్షుడు పంబాల సుధాకర్. శేఖర్. బేడ బుడగ జంగాల ప్రధాన కార్యదర్శి కడమంచి జంబులు. చిత్తారి సత్యం బేడ బుడగ జంగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు

వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 6,(తరంగాలు):శనివారం రోజు కరీమాబాద్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జక్కుల రాజు ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమాన్ని మహనీయుల విగ్రహాల వద్ద పూలమాలవేసి 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల అంబేద్కర్,భవన్ కమిటీ అధ్యక్షులు నీలం






మల్లేశం మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు యువత విద్యార్థులతో అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు క ృషి చేయాలని జై భీమ్ నినాదాలతో అంబేద్కర్ రాజ్యాంగం రాసి భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా తీసుకునే విధంగా రాశారని గుర్తు చేస్తూ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి తరాల రవితేజ,కోశాధికారి బొమ్మల రాంప్రసాద్ భవన కమిటీ పెద్దలు జక్కుల భాస్కర్,నీలం స్వామి,ఎరుకల ఐలయ్య,నీలం రాజు,గాలి నవీన్,జోడి ముంతల రాజు, గుండమల్లా అశోక్ మహిళా నాయకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు

## టీబీ నియంత్రణకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి



హనుమకొండ టౌన్,డిసెంబర్ 6,(తరంగాలు):టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లోని కానారేన్స్ హాలులో పట్టణ పరిధిలోని బోడగుట్ట, సోమి డి, వడ్డేపల్లి, లష్కర్ సింగారం, పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాలు, హసన్ పర్తి, కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆరో గ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారుజిల్లాలో 1,98,000 ప్రభావిత గ్రూపులకు చెందిన వారిని పరీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించవలసి ఉండగా 1,30,049 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. స్క్రీనింగ్ తక్కువగా నిర్వహించిన వడ్డేపల్లి, లష్కర్ సింగారం, కడిపికొండ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులను ఇందుకు గల కారణాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేశంలో టీబీ నిర్మూలన లక్ష్యంగా ఈ కార్యక్రమం టీబీ ముక్త్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారజిల్లాలో టీబీ నియంత్రణ కార్యక్రమాలకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని దానికి అనుగుణంగా స్క్రీనింగ్, ఎక్స్ రే, నాట్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన మొబైల్ ఎక్స్ రే మిషన్ ను పరిశీలించి ప్రణాళిక ప్రకారం ఎక్కడైతే ఎక్స్ రే పరీక్షలు తక్కువగా నిర్వహించారో అక్కడి ప్రజలకు అవగాహన కల్పించి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించాలన్నారుగ్రామీణ ప్రాంతాల్లో స్క్రీనింగ్ బాగానే చేస్తున్నప్పటికీ పట్టణ పరిధిలో మాత్రం చాలా తక్కువగా ఉందని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కూడా స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న సిబ్బంది, వనరులతో టిబి ముక్త్ భారత్ ,ఎన్సిడి, మాతా శిశు సంక్షేమంతో పాటు ఇతర అన్ని ఆరోగ్య కార్యక్రమాలు లక్ష్యాలను సాధించాలని, లేనట్లయితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారుఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్, గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉన్న ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు, ఆశాలవారీగా సమీక్షించి కారణాలను తెలుసుకొని వాటిని అధిగమించి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.100 శాతం ప్రసవాలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగడానికి ప్రోత్సహించిన ఆరుగురు ఆశాలను శాలువాలతో సత్కరించారు.ఈ సమావేశంలో అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, పీవోడిటి డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ జ్ఞానేశ్వర్, డెమో వి అశోక్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాచారంలో అక్రమ నిర్మాణాల తొలగింపు



ఉప్పల్, డిసెంబర్ 6,(తరంగాలు): ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం బాబా నగర్ ఏసిపిటి ప్లాంటు సమీపంలో మూతపడిన తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రాధికారులు తొలగించారు. వ్యవసాయ రంగంలో రైతులకు వాడే రసాయన ఎరువులు తయారీ కోసం ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఇక్కడ కంపెనీ ఏర్పాటు చేశారు లాభాలు లేకపోవడంతో ఈ కంపెనీని చాలా సంవత్సరాల నుండి మూతపడి ఉంది. 25 ఎకరాల విస్తీర?ం కలిగిన ఈ కంపెనీ మూతపడడంతో రక్షణ కొరవబడి అక్రమ నిర్మాణాలు వెలిశాయి. ప్రభుత్వ స్థలాలు చెరువులు పరిరక్షణ కోసం ఏర్పా టు చేసిన హైడ్రా కు ఫిర్యాదు అందడంతో భారీ బలగాలతో హైడ్రా ఎంట్రీ ఇచ్చింది. దుర్గా నగర్ బాబా నగర్ ఆనుకొని ఉన్న కంపెనీ స్థలాలను ఆక్రమించిన పలు నిర్మాణాలను హైడ్రాధికారులు తొలగించారదీంతో తమకు నోటీసులు ఇవ్వకుండానే హైడ్రా అధికారులు తమ ఇల్లు ఎలా కూల్చివేస్తారంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బంది సహకారంతో హైడ్రాధికారులు నిర్మాణాలను తొలగించారు. ఈ సందర్భంగా హైడ్రా ఇన్స్పెక్టర్ ఆదిత్య మాట్లాడుతూ ప్రభుత్వ భూములు నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్

# ప్రత్యేక ఆకర్షణగా 'ఇందిరా మహిళా శక్తి స్టాల్'

హైదరాబాద్, : భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగుతు న్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ మహిళా సాధికారతకు ప్రతీకగా ఇందిరా మహిళా శక్తి స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రజాప్రభుత్వం మహిళ ల ఆర్థిక, సామాజిక అభ్యున్నతిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న విధానాలకు ఈ స్టాల్ అద్దం పడుతోంది. మహిళా స్వయం సహాయక సంఘాల శక్తి, సాధికారత, వ్యాపార నైపుణ్యాలను జాతీయ, అంత ర్జాతీయ ప్రతినిధుల ముందు సమగ్రంగా ప్రదర్శించే వేదికగా ఇందిరా మహిళా శక్తి స్టాల్ నిలుస్తోందిపట్టణ పేదరిక నిర్మూళన సంస్థ (సెర్ప్), తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌లో, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం చేపట్టిన అనేక వినూత్న కార్యక్రమాల నమూనాలు ప్రదర్శిస్తున్నారు. మహి ళలే నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి పెట్రోలు బంకు, హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్, జిల్లాల వ్యాప్తంగా నిర్మితమైన ఇందిరా మహిళా శక్తి భవనాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్లు, అలాగే ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ వంటి విభిన్న వ్యాపారాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలు సాధించిన విజయాలు ఈ స్టాల్‌లో ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయిగ్రామీణ స్థాయి నుంచి గ్లోబల్ వేదిక వరకు మహిళల ప్రయాణాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన డాక్యుమెంటరీలను ప్రదర్శన కోసం ప్రత్యేక స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. మహిళా స్వయం సహాయక బ ృం దాలు ఎలా వ్యాపారవేత్తలుగా ఎదిగాయి, ప్రభుత్వ ప్రోత్సాహంతో స్వయం ఉపాధి ఎలా సుస్థిర ఆదాయ మార్గాలుగా మారిం ది.. అనే అంశాలు ఈ డాక్యుమెంటరీల ద్వారా సందర్శకులు తెలుసుకోగలగు తారు. అలాగే మహిళా సంక్షేమం కోసం ఇటీవల ప్రభుత్వం ప్రారంభించిన నూతన కార్యక్రమాల వివరాలను కూడా




స్టాల్‌లో సమగ్రంగా ప్రదర్శిస్తున్నారుప్రజా ప్రభుత్వ పాలనలో మహిళా సాధికారతకు ఇస్తున్న ప్రధాన్యతఈ స్టాల్‌లో ప్రతిఫలిస్తోంది. వేల కోట్ల రూపాయల బ్యాంకింగ్ లింకేజ్ రుణాల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక బలాన్ని అందించడం, వందల కోట్ల రూపాయల వడ్డీ చెల్లింపులతో మహిళలపై రుణభారాన్ని తగ్గించడం, మహిళా సభ్యులకు రూ.10 లక్షల లోన్ బీమా, రూ.2 లక్షల ప్రమాద బీమా వంటి భద్రతా చర్యలు రేవం త్ రెడ్డి నేత ృత్వంలోని ప్రజా పాలనలో, మంత్రి సీతక్క మార్గదర్శనంలో.. మహిళల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.ఇప్పటికే 20కు పైగా విభిన్న వ్యాపార రంగాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తూ, మహిళలను యజమానులుగా, నాయకులుగా తీర్చిదిద్దే దిశగా తెలం గాణ ప్రభుత్వం ముందుకె ళుతోంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్టాల్, మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి అన్న ప్రజా ప్రభుత్వ సంకల్పా నికి ప్రతీకగా నిలిచి, దేశం ప్రపంచం ద ృష్టిని ఆకర్షిస్తోంది.

## బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

హైదరాబాద్, డిసెంబర్ 6,(తరంగాలు): తెలంగాణ ఎన్‌జిఓ యూనియన్, హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం ఘనంగా నివాళులర్పించారు. యూనియన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, యూనియన్ అధ్య క్షుడు విక్రమ్ అధ్యక్షత వహించగా, అతిథిగా సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను, ఆయన పోషించిన మహోన్నత పాత్రను గుర్తుచేసుకున్నారు. 'డా. బాబాసాహెబ్ అధ్యక్షుడు ఉద్యోగులు, యువత నేర్చుకోవాల్సిన ముఖ్య అంశాలను వివరించారు.కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె. ఆర్. రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఖాలెద్ అహ్మద్, శంకర్, కార్యవర్గ సభ్యులు మోఖీమ్ ఖురేషీ, క్లాస్ 4 సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు దాస్యా నాయక్, ఖదర్ బిన్ హసన్, ఈ.ఎన్.టి. హాస్పిటల్ ప్రతినిధి రాజు, ఐ.టి.ఐ. ప్రతినిధి సత్యనారాయణ, జిల్లా ఏ.పి.ఆర్.ఓ. ప్రతినిధి మహమ్మద్ వాహీద్

# వైభవంగా 'మేరు అంతర్గని 2025'

హైదరాబాద్,డిసెంబర్ 6,(తరంగాలు): మియాపూర్‌లోని మేరు ఇంటర్నేష నల్ స్కూల్ వార్షిక కళా ప్రదర్శన 'మేరు అంతర్గని 2025'ను వైభవంగా నిర్వహించింది. 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు రూపొందించిన 3,000 కు పైగా పెయింటింగ్స్, స్కల్ప్చర్స్, థీమ్ ఆధారిత ఇన్స్టాలేషన్లు ఈ ఎగ్జిబిషన్ను ప్రత్యేకంగా నిలిపాయి. ఈ కార్యక్రమాన్ని ప్రసిద్ధ కళాకారుడు ఎం. వి. రమణ రెడ్డి ప్రారంభించారుమేరు ఇంటర్నేషనల్ స్కూల్ వ్యవస్థా పకురాలు మేఘన గోరుకంటి జూపల్లి, యశోదా హాస్పిటల్స్ సహవ్యవస్థాపకులు దేవేందర్ రావు గోరుకంటి, ప్రముఖ డిజైనర్ ఐశ్వర్య రావు గోరుకంటి పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ ఏడాది ప్రదర్శనకు 'ఓపెన్ థీమ్'ను ఎంచుకోవడం వల్ల విద్యార్థులు స్వేఛగా పద్ధతులు, టెక్స్చర్లు, రంగులు, భావాలు, వీక్షణ కోణాలను అన్వేషించగలిగారు.అబ్స్ట్రాక్ట్ నుండి హైపర్-రియలిజం వరకు, నగర ద ృశ్యాల నుండి లోతైన భావ వ్యక్తీకరణల వరకు విభిన్న కళాఖండాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రధానంగా టైమ్‌లైన్స్ ఆఫ్ ఇమేజినేషన్ అనేది 220 స్కూల్ రోజుల అనుభవాలను గడియారాల రూపం లో చూపిన వినూత్న స ృష్టి. అలాగే వీఆర్ ఆర్‌డివైన్.. రోజువారీ నిర?యాలు జీవితాన్ని ఎలా మలుస్తాయో గుర్తుచేసే ధ్యానాత్మక కళ. ఫుడ్ ఫర్ ద మోడ్రన్ వరల్డ్- చెక్కిన అక్షరాలను ధాన్యాల్లా అమర్చి రైతులకు నివాళి అర్పించే భావనాత్మక ప్రయత్నం.వింగ్స్ ఆఫ్ వండర్- పేపియర్‌మ్షేలో రూపొందించిన లైఫ్-సైజ్ పెగసస్ అపార ఊహాశక్తికి చిహ్నం. వ్యవస్థాపకురాలు మేఘన గోరుకంటి జూపల్లి మాట్లాడుతూ.. అంతర్గని మా విద్యార్థుల ఊహ, ధైర్యం, లోతైన కళాత్మకతకు ప్రతిబింబం. ప్రతి విద్యార్థి స్వీయ వ్యక్తీకరణకు ప్రేరణ పొందే వాతావరణాన్ని మెరూ నిర్మిస్తోంది అని తెలిపారు. రమణ రెడ్డి విద్యార్థుల ఒరిజినాలిటీ, ధైర్యమైన ప్రయోగాలు, థీమాటిక్ ఎక్స్ప్రెషన్ను ప్రశంసించారు.

## మహిళా కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సు

హనుమకొండ టౌన్, డిసెంబర్ 6,(తరంగాలు): హనుమకొండ వడ్డేపల్లి పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) లో సైబర్ జాగరూకత దివస్ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి తెలిపారు. లు పాల్గొని విద్యార్థినులకు రోజువారి జీవితంలో సైబర్ నేరస్థుల వలలో చిక్కుకోకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, అనుకోని సంఘటనలు సంభవి స్తే పోలీస్ అధికారులను ఎలా సంప్రదించాలి, సైబర్ సెక్యూరిటీ హెల్ప్ లైన్ ఎలా వినియోగించుకోవాలి మొదలైన విషయాలపై విలువైన సమాచారం అందించారుకళాశాల ప్రిన్సిపల్ లెఫ్టి నెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పింగిళి కళాశాల విద్యార్థినులు సైబర్ సెక్యూరిటీ కి సంబంధించిన జాగ్రత్తలు తాము తీసుకుంటూ సామాజిక బాధ్యతగా తమ కుటుంబ సభ్యులకు, చుట్టుపక్కల ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.

RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper
ఆదివారం 7 డిసెంబర్ 2025

## శ్రీ భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామికి తోమాల సేవ



పరవాడ డిసెంబర్ 6,(తరంగాలు): పరవాడ మండలం, ఈ.బోనంగి పునరావాస కాలనీ కొండపై కొలువైయున్న కలియుగ దైవం శ్రీ భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి విశిష్ట పూజలు, తోమాల సేవ నిర్వహించబడింది. ఆలయ ప్రధానార్చకులు స్వామివారికి సుప్రభాత సేవ మొదలుకొని, పంచామ ృతాలతో స్వామివారిని అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంకార ప్రియుడైన స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో, తులసి దళాలతో అందంగా అలంకరించారు. తదనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ గోత్రనామాలతో పూజలు నిర్వహించుకున్నారు.

## ఏపీఎన్జీఓస్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం



చోడవరం డిసెంబర్ 6,(తరంగాలు):అనకాపల్లి జిల్లా చోడవరం తాలూకా ఏపిఎన్జీవోఎస్ అసోసియేషన్ శనివారం నాడు సమయం ఉదయం 9:30 చోడవరం ఎండిఓ ఆఫీస్ లో ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్ సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా జీవి రమణబాబు మరియు అదనపు ఎన్నికల అధికారిగా కె శ్రీనివాసరావు ఎన్నికల పరిశీలకులుగా త్రినాద్ వీరి సమక్షంలో ఈ దిగువ పోస్టులకు నామినేషన్లు దాఖలు అయిన కారణంగా వీరిని ఏకగ్రీవంగా డిపార్ట్మెంట్ అధ్యక్షులుగా ఎస్వి రమణ హెల్త్ డిపార్ట్మెంట్ అసోసియేట్జి గోవిందరాజు వెటర్ని డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు కేవీ శివ గణేష్ ఇరిగేషన్ ఉపాధ్యక్షులు బ్లిని అశోక్ పంచాయతీరాజు కార్యదర్శి ఎస్ సింహాచలం జాయింట్ సెక్రటరీ పి రాజేశ్వరరావు జివిఎస్ఎస్ జాయింట్ సెక్రెటరీ బి ఈశ్వరరావు వార్డెన్ జాయింట్ సెక్రెటరీ ఎస్ సెక్రెటరీ కె సింహాచలం నాయుడు, ట్రెజరర్ డిపార్ట్మెంట్ ట్రెజరర్ గా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు

### చోడవరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు



చోడవరం డిసెంబర్ 6,(తరంగాలు): చోడవరం పట్టణం స్థానిక ఇందిరా కాలనీలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మూర్త శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఉదయం 7 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించారు.మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ఈ దేశానికి శరణ్యం, ప్రపంచ మేధావి అని బహుముఖ ప్రజ్ఞాశాలి అని స్త్రీలకు ఓటు హక్కు కల్పించి, స్త్రీ విద్యకు ప్రోత్సాహం అందించారని ఆయన ను సూర్తిగా తీసుకొని యువత ముందుకు ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొత్తల ఈశ్వరరావు, రాధిక ఉద్యోగుల సంఘం జిల్లా ట్రెజరరీ, పెదమట్ల తాతాజీ, మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా సీనియర్ నాయకులు అత్తోట వజ్రభూషణం, తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మండల విద్యా కేంద్రంలో ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి



గొలుగొండ డిసెంబర్ 6,(తరంగాలు): భారత రాజ్యాంగ నిర్మాత,సామాజిక న్యాయ దార్శనికుడు డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ మహాపరినిర్వాణ దినోత్సవం (వర్ధంతి) సందర్భంగా శనివారం గొలుగొండ మండల విద్యా కేంద్రంలో ఆయన విగ్రహానికి విద్యాశాఖ అధికారులు పూలమాల వేసి,ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత శ్రేష'మైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన ప్రపంచ మేధావి డా" బి.ఆర్.అంబేద్కర్ అని,ఆయన ఒక కులానికి, మతానికి, ప్రాంతానికి పరిమితమైన వ్యక్తి కాదు %--% ఆయన ప్రపంచ మేధావి అని,అందుకే ప్రపంచంలోని అత్యధిక దేశాలు ఆయన విగ్రహాలను ఏర్పాటు హెడ్ మాస్టర్ దాసు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాంతం అసమానతలను, అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అలుపెరుగని క ృషి చేశారని ఆయన ఆశయాలు యువతకు ఎంతో సూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# ఊపిరితిత్తుల్లో గుచ్చుకుపోయిన ఇనుప రాడ్లు

హైదరాబాద్, డిసెంబర్ 6,(తరంగాలు): నగరంలో నిర్మాణంలో ఉన్న ఒక భవనం మూడో అంతస్తు నుంచి నవీన్ కుమార్ అనే ఓ భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు పడిపోయాడు. అతడి ఊపిరితిత్తుల్లోకి ఇనుప రాడ్లు గుచ్చుకుపోయి, వాటికి రంధ్రం పడింది. ఆ కార్మికుడికి అమోర్ ఆస్పత్రి వైద్యులు రికార్డు సమయంలో అత్యవసర శస్త్రచికిత్స చేసి, ప్రాణాలు నిలబెట్టారు. 42 ఏళ్ల వయసున్న నవీన్ కుమార్ను ఆస్పత్రికి తీసుకొచ్చేసరికి అతడి శరీరం నుంచి రెండు ఇనుప రాడ్లను తొలగించారదాదాపు 2-3 లీటర్ల వరకు రక్తం పోవడం, ఊపిరితిత్తులకు-ఛాతీ గోడకు మధ్య రక్తం గడ్డకట్టడం, ఊపిరితిత్తులకు రంధ్రం పడడం... ఇన్ని సమస్యలు అతడికి ఉన్నాయి. శరవేగంగా రక్తం ఎక్కించి, రీససిటేషన్ చేశారు. గాయం చాలా పెద్దగా ఉన్నట్లు సీటీ స్కానింగ్లో తెలిసింది. దాంతో వెనువెంటనే అతడిని ఆపరేషన్ థియేటర్కు తరలించారు. వైద్యులు అతడికి అత్యవసరంగా థొరకాటమీ శస్త్రచికిత్స చేశారు. అతడి ఎడమ ఊపిరితిత్తిలోని శ్వాసకోశం పూర్తిగా ధ్వంసమైపోయిందాంతో దాన్ని తొలగించాల్సి వచ్చింది. కానీ రక్తస్రావం చాలా ఎక్కువగా ఉండడంతో నవీన్ రక్తపోటు మరింతగా పడిపోసాగింది. ఫలితంగా రక్తం మరింత ఎక్కించారు. ఒక ఊపిరితిత్తి మాత్ర మే పనిచేస్తుండటంతో దాన్ని రక్షించేందుకు వెంటిలేషన్ వ్యూహాలను అమలు చేశారు. అతడికి ఆక్సిజన్ ఏమాత్రం అందకపోతున్నా కూడా మెదడు, ఇతర కీలక అవయవాలు ఏవీ దెబ్బతినకుండా వైద్యబ ృందం చాలా కష్టపడిందిఅమోఆర్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, ఆర్థో ఆంకాలజీ సర్జన్ డాక్టర్ కిశోర్ బి. రెడ్డి మాట్లాడుతూ, మేం చికిత్స చేసిన వాటిలో ఇది అత్యంత సంక్లిష్టమైన, సమస్యాత్మకమైన ట్రామా కేసు. మా అత్యవసర, సర్జికల్, ఎనస్థీషియా, క్రిటికల్ కేర్ బ ృందాల్లోని వైద్యులందరూ అదు తేమైన సమన్వయంతో పనిచేసి అతడి



ప్రాణాలు కాపాడారని అన్నారు. వైద్యబ ృందంలో శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ పూజిత, ఎమర్జెన్సీ బ ృందానికి చెందిన డాక్టర్ నందీప్, డాక్టర్ అశోక్, క్రిటికల్ కేర్ విభాగ నిపుణులు డాక్టర్ ప్రత్యూష, ఎనస్థీషియా నిపుణులు డాక్టర్ జగదీష్ కీలకంగా వ్యవహరించారు.

## వైకాపా కోటి సంతకాల సేకరణ

ఆనందపురం డిసెంబర్ 6,(తరంగాలు): ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీ కరణకు వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమాన్ని భీమిలి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అనందపురం లో సర్పంచ్ చందక లక్ష్మి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ సుమారు 400 మంది నుండి సంతకాలు సేకరించారు. గత ప్రభుత్వంలో 8480 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను నిర్మించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటు కరణం చేయడం వలన పేద మధ్యతరగతి విద్యార్థులు పెద్ద చదువులు చదవడానికి నోచుకోరని వివరించడం జరిగింది. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇచ్చినటువంటి






హామీలను నెరవేర్చడం లేదని. పేద ప్రజలను ఎంతగానో ఇబ్బంది పెడుతున్నారని లక్ష్మీ వివరించడం జరిగింది. కార్యక్రమంలో చందక సూరిబాబు, షిణగం చిన్న రామారావు, చందక అప్పల స్వామి, వైస్ సర్పంచ్ బంటుపిల్లి రమణమ్మ, చందక అప్పలనాయుడు, ధనియాల శీను, రౌతు ఆదిబాబు, కోరాడ శీను, వార్డు మెంబర్లు కోరాడ పైడినాయుడు, నడిపూరి రాము నాయుడు, ఎడ్ల అప్పలనాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గిరిజన గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ సేవలు అభినందనీయం




**బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి**

హుకుంపేట డిసెంబర్ 6,(తరంగాలు): గిరిజన గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ జాతీ య సేవా పథకం సేవలు చెయ్యటానికి ముందుకు రావడం అభినం దనీయం అని బీజేపీ జిల్లా అధ్యక్షులు, మఠం పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి అన్నారు. శనివారం మఠం పంచాయతీ ఆంధ్ర వనవాసీ బాలికల విద్యార్థి నిలయం వద్ద హుకుంపేట జ్ఞాన సాగర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు మఠం పంచాయతీ లో నిర్వహించే ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హుకుంపేట జ్ఞాన సాగర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -3 ఆధ్వర్యంలో తమ పంచాయతీ ప్రజలకు వివిధ అవగాహనా కార్యక్రమాల కల్పనకు వారం రోజుల పాటు జరిగే సేవా కార్యక్రమాల్లో ప్రజలను, యువతను భాగస్వామ్యం చేస్తూ ముందుకు సాగుదాం అని అన్నారు. అనంతరం హుకుంపేట జ్ఞాన సాగర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాలతీ పట్నాయక్ మాట్లాడుతూ నేటి నుంచి వారం రోజుల పాటు మఠం పంచాయతీ లోని తొమ్మిది గ్రామాల్లో విస్త ృత సేవలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ వాలింటర్స్ స్వఛ్ఛ భారత్, నిరక్షరాస్యులకు విద్యపై అవగాహనా, బాల్యవివాహాల నిర్ములన, వంటి ఎన్ ఎస్ ఎస్ యూనిట్-3 ప్రోగ్రాం అధికారి రవి కిరణ్, స్థానిక జిల్లా పరిషత్ ప్రదానోపాధ్యయులు నాగేశ్వర రావు, పాడేరు శ్రీ సత్య సాయి ఇంగ్లిష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్, వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ప్రతినిధులు సాయి ప్రసాద్, దుర్గ, దేవి, ఎన్ఎస్ఎస్ వాలింటర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## దళితులు, కాపులు కలసి రాజ్యాధికారం చేపట్టడం ఇష్టం లేకే పీవి సునీల్ కుమార్ పై లేని ఆరోపణలు...

**ఏయిమ్ జిల్లా కమిటీ నాయకులు**


అనకాపల్లిడిసెంబర్ 6,(తరంగాలు): అనకాపల్లి జిల్లా అంబేద్కర్ ఇండియా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ముందుగా డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్. సాల్మన్ రాజు మాట్లాడుతూ ఇటీవల ఎయిమ్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ ఐపిఎస్ అధికారి పీవి సునీల్ కుమార్ చోడవరంలో జరిగిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలను ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ క ృష?ంరాజు వక్రీకరించడం తీవ్రంగా ఖండించారు. సునీల్ కుమార్ కాపులు%--%దళితులు కలిసి అధికారం చేపట్టాలని మాత్రమే తన అభిప్రాయం వ్యక్తం చేశారని, అందులో ఎక్కడా సీఎంపై విమర్శలేదని స్పష్టం చేశారు. ఆయనపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. డిప్యూటీ స్పీకర్ రాజ్యాంగబద్ధ పదవి చేపట్టటానికి రఘు రామరాజుకు అర్హతే




లేదని, దమ్ముంటే రాజీనామా చేసి సునీల్ కుమారునికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత సంఘాలన్నీ ఏకమై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కాపులు, దళితుల కలిసి రాజ్యాధికారం చేపట్టడం మీకు ఇష్టం లేకపోతే బహిరంగా చెప్పాలని, లేకపోతే విమర్శలు సోషల్ మీడియా కన్వీనర్ మెరుగు శేఖర్, సభ్యులు ఎన్ చిరంజీవి మాట్లాడారు.

# ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

కుమ్రం భీం ఆసిఫాబాద్ డిసెంబర్ 6,(తరంగాలు): పంచాయతీ ఎన్నికల నిర్వ హణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యా ధికారి దీపక్ తివారి అన్నారు. శుక్రవారం తిర్యాణి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లు, రికార్డులను పరిశీలించి ఎన్నికల సంబంధిత విధులు, శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై అధికారులకు పలు సూ చనలు చేశారునామినేషన్ దాఖలు దాదాపుగా పూర్తి అయినందున ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నామినేషన్లను పరిశీలించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనం నిర్వహణ, మహిళా స్వయం సహాయక సంఘా ల కార్యకలాపాలపై సమీక్షించి పొదుపు సంఘాల ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించాలని తెలిపారస్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూత పథకాలను సక్రమంగా అమలు చేస్తూ మహిళల ఆర్థిక అభివ ృద్ధికి క ృషి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. గర్భిణు లు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికల సం క్షేమంలో భాగంగా సకాలంలో మెనూ ప్రకా రం పౌష్టిక ఆహారాన్ని అందించాలని, గర్భిణులు గర్భస్థ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని, సకాలంలో వైద్య



పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారుపిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎదుగుదల లోపం గల పిల్లలను గుర్తించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి.వి.టి.జి. (ముఖ్యంగా ప్రమాదంలో ఉన్న గిరిజన సమూహాలు) లబ్ధిదారులకు ప్రభు త్వ పథకాలు సక్రమంగా అందేలా చూడాలని తెలిపారు. మండలంలోని రాళ్ల కన్నెపల్లి గ్రామంలో గల ప్రాథమిక, ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, రిజిస్టర్లు, మధ్యా హ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, తరగతి గదులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. మన

## గంగవరం మత్స్యకార గ్రామాలలో ఫాగింగ్



పెదగంట్యాడ డిసెంబర్ 6,(తరంగాలు):గాజువాక నియోజవర్గం 64వ వార్డు గంగవరం జాలారిపల్లిపాలెం పెద్దపల్లి పాలెం చిన్న పల్లి పాలెం గ్రామాలలో శనివారం పలుచోట్ల మహావిశాఖ నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి ఆదేశాల మేరకు ఫాగింగ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. జనసేన 64 వార్డు ప్రెసిడెంట్, జిల్లా మాజీ పార్లమెంట్ అధికారి ప్రతినిధిచోడి పిల్లి ముసలయ్య, టిడిపి 64 వార్డు ప్రెసిడెంట్ కొవిరి హరికృష? దగ్గరుండి ఫాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ వి ధనరాజు చేశారు. శివ కూటమి నాయకులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కు ఘన నివాళులు




కోటబొమ్మాలి డిసెంబర్ 6,(తరంగాలు): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోటబొమ్మాలి మండలం కురుడు పంచాయతీ పాకివలస గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆలోచనలు, సమానత్వం కోసం చేసిన పోరాటం, ప్రతి వ్యక్తికి హక్కులు కల్పించిన మహత్తర కృషిని స్మరించుకుందామన్నారు. మంచి సమాజం అంటే ఒక్కరికే కాదు అందరికీ అవకాశాలు, గౌరవం, న్యాయం ఉండే స్థితి అని ఆయన చూపించి వెళ్లారు. ఆయన చూపిన మార్గాన్ని మనం ఆచరణలో పెట్టడ మే నిజమైన నివాళి అన్నారు.

### పెదగంట్యాడలో పర్యటించిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్



పెదగంట్యాడ డిసెంబర్ 6,(తరంగాలు): ఏపీఎస్ఆర్టీసీ విశాఖపట్నం రీజనల్ మేనేజర్ బి అప్పలనాయుడు గాజువాక డిపో కి సంబంధించిన పెదగం ట్యాడ బస్ స్టేషన్ మరియు కార్గో పాయింట్ ను శనివారం తనిఖీ చేశారు. ఈ కార్గో పాయింట్లు వినియోగదారులకు మరింత సేవ ను అందించాలని, అదేవిధంగా గాజువాక నుండి పారిశ్రామిక వాడలోని ఉత్పత్తులను వివిధ ప్రాంతాలకు తీసుకుని వెళ్లే లాగా తగు చర్యలు తీసుకోవాలని, గాజువాక కార్గో పాయింటు ప్రయాణికులకు మరియు వినియోగదారులకు ఇంకా విస్త ృతంగా శనివారం కోరారు. ఏపీఎస్ ఆర్టీసీలో అతి త్వరగా 48 గంటల లోపు పార్సెల్ డెలివరీ చేస్తున్నందున వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు.

### అల్లు వారి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ప్రదీప్ నాయుడు, సిరమ్మ



జామి డిసెంబర్ 6,(తరంగాలు): గజపతినగరం నియోజకవర్గం జామి మండలం జామి గ్రామంలో అల్లు అవినాష్ వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కుమారుడు పుట్టిన రోజు వేడుకలకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అల్లుడు ప్రదీప్ నాయుడు , కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని చిరంజీవి ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper



# గ్రామాల అభివృద్ధి చేస్తుంది.. చేసింది కేంద్ర ప్రభుత్వమే

గద్వాల,డిసెంబర్ 6,(తరంగాలు):: గ్రామాల్లో అభివ ృద్ధి జరిగింది అంటే.. కేవలం కేంద్రం నిధులతో తప్ప రాష్ట్ర ప్రభుత్వం నుంచి పైసా నిధులు రాలేదని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని డి కే బంగ్లా లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ప్రజలను బ్రహ్మాం డంగా మోసం చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలు చేసుకుంటుందని గత ప్రభుత్వం సర్పంచ్ లతో పనులు చేయించి బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నారుకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా ఆ బిల్లులు చెల్లించలేదని ఇంకా అధికారుల చుట్టూ సర్పంచులు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా రూపాయి కూడా విడుదల చేయలేదని స్వయాన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిధులు లేక రూ.లక్ష పనికూడా చేయలేక పోతున్నాం అంటున్నారు. గ్రామాల అభివ ృద్ధికి నిధులు ఇచ్చేది మోదీ సర్కార్




అని గ్రామాల్లో రోడ్లు గుంతలు పడి ఉన్న పట్టించుకోవడం లేదన్నారుఅభివృద్ధి కోసం అధికార పార్టీలోకి వెళ్ళామని ఎమ్మెల్యే అంటున్నారని నియోజకవర్గం అభివ ృద్ధి కోసం అధికార పార్టీకి వెళ్లారా..? లేక పోతే సొంత ప్రయోజనాల కోసం వెళ్ళరా అనేది ప్రజలకు తెలుసునని గతంలో ఉన్నది అధికార పార్టీనే కదా.. చేసిన అభివ ృద్ధి ఏంటి.? అని ఆమె ప్రశ్నించారు. మేము ప్రారంభించిన నెట్టెంపాడు, గట్టు లిఫ్ట్ లను రెండు టర్ములు అయిన పూర్తి చేయలేదని గట్టు లిఫ్ట్ పూర్తి కావాలంటే ఇంకా ఆరునెలలు కావాలని అంటున్నారన్నారు జూరాల ప్రాజెక్ట్ లో మెయింటనేన్స్ లేదు ..జూరాల ప్రాజెక్ట్ ను కాపాడాలంటే.. సమాంతరంగా సేఫ్టీ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఇటీవల వచ్చిన వరదలకు జూరాల ప్రాజెక్ట్ గేట్లు మొరాయించడం, ఇరిగేషన్ బ్రిడ్జి కట్టకుండా ఆర్ అండ్ బి బ్రిడ్జి గా మార్చారని ఎవరి ప్రాజెక్టు కు భవిష్యత్ లో నష్టం జరిగితే.. పూర్తి బాధ్యత సీఎం వహించాల్సి ఉంటుందని జూరాల ప్రాజెక్ట్ సేఫ్టీ బ్రిడ్జి వెంటనే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వన్నీ విజ్ఞప్తి చేస్తున్నామన్నారురేవుల పల్లె వద్ద వెంటనే ప్రాజెక్ట్ సేఫ్టీ బ్రిడ్జి కట్టాప్రాజెక్ట్ సేఫ్టీ కోసంకమిటీ వేయాలని ప్రాజెక్ట్ సేఫ్టీ కోసం కడుతున్న బ్రిడ్జి ఆ.. లేక ట్రాన్స్పోర్ట్ కోసం కడుతున్న బ్రిడ్జి ఆ చెప్పాలన్నారు.

## వెనుకబడిన వర్గాల కు చివర శ్వాస వరకు పోరాడిన మహనీయులు బి ఆర్ అంబేద్కర్

టెక్కలిడిసెంబర్ 6,(తరంగాలు): బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం సామాజిక న్యాయం కోసం చివర శ్వాస వరకు పోరాడిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొ మ్మాలి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని స్థానిక అంబేద్కర్ కూడలి సమీపంలో ఉన్న విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు నిజంగా ఎన్నటికీ మరువలేనివని, సామాజిక న్యాయం కోసం పోరాడుతూ దళితులకు, మహిళలకు మరియు కార్మికులకు హక్కులను కల్పించే వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మీనా కుమార్, జనరల్ సెక్రెటరీ శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు ఆకులు ప్రకాష్ రావు, బాబురావు, నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు

## అపరాలు పంటలపై రైతులకు అవగాహన



దత్తిరాజేరు డిసెంబర్ 6,(తరంగాలు): రబీలో చోడి మినుము పెసర పంటలు పై రైతులకు శనివారం రాజుల రామచంద్రపురం రైతు సేవా కేంద్రంలో ఆత్మ వారి సౌజన్యంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ విత్తన శు ద్ధి చేయడం వల్ల కలుగు ప్రయోజనాలు పోత పిందే కాయ దశలో తప్పనిసరిగా పురుగుమందు తెగులు మందు పిచికారి చేసుకోవాలని ఇలా చేసుకోవడం వల్ల అదనంగా ఒక క్వింటా దిగుబడి పెరుగుతుందని అదేవిధంగా జీవన ఎరువులు జీవన శిలీంద్ర నసీనులు వినియోగం పెరగాలని రసాయకి ఎరువులు వినియోగం రసాయనక పురుగు మందుల వాడకం తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న ధాన్యం కొనుగోలుగా ప్రేమ శాతం ఇతర నాణ్యత ప్రమాణాలు గూర్చి సిబ్బందికి మరియు రైతులకు అవగాహన తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చెల్లూరి అప్పలనాయుడు రైతులు వ్యవసాయ నాయకులు పాల్గొన్నారు.

## టెక్కలి సి పి ఎమ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

టెక్కలి డిసెంబర్ 6,(తరంగాలు): సాంఘిక అసమానతలపై అలుపెరగని పోరాటయోధుడు, నవభారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రధమ న్యాయశాఖ మంత్రి, కార్మిక హక్కుల ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సభ టెక్కలి ఆది ఆంధ్ర వీధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగాన్నికా పాడుకొందాం, మతోన్మాధం ను వ్యతిరేకిద్దాం, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నంబూరు షణ్ముఖరావు, కొల్లి ఎల్లయ్య, ఉర్జాన దుర్గాప్రసాద్, గ్రామ పెద్దలు యాగాటి శివరావు, యర్ర వెంకట్రావు, పినిమింటి రామారావు, దాసరి వైకుంఠ రావు, దండాసి ఈశ్వరరావు, అంగన్వాడీ, పిల్లలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్ములు చిరస్మరణీయులు




పోలాకి డిసెంబర్ 6,(తరంగాలు): త్యాగమూర్తులు మహాత్ములు చిరస్మర ణీ యులని మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన క ృష? దాస్ అన్నారు. శని వారం పోలాకి కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం అయన మాట్లా డుతూ త్యాగదనులు సూార్తితో ప్రజాసేవ చేయాలని, లక్ష్యాలతోనే ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుల ప్రతినిధి ముద్దాడ బైరేగినాయుడు, జిల్లా డిసిసిబి మాజీ అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, వైయస్సార్ పార్టీ మండల యువజన అధ్యక్షులు రెడ్డి కోట త్రినాధరావు, నరసన్నపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, సర్పంచ్ మజ్జి రమణమ్మ ఉపాధ్యాయులు యర్రన్ననాయుడు, వల్లం నాయుడు, సర్వేయర్ చిన్నప్పన్న, కోర్లాన చిన్న రాములు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగాలి : ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆముదాలవలస డిసెంబర్ 6,(తరంగాలు):: ఆముదాలవలస లో భారత రాజ్యాంగ శిల్పి, దళిత–బహుజన సంక్షేమానికి జీవితాంతం పోరాడిన మహానేత, భారతరత్న డా" బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మరియు రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవి కుమార్ మాట్లాడుతూ డా. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలు ఎల్లప్పుడూ సమాజాన్ని ముందుకు నడిపించే దీపస్తంభాలుగా నిలుస్తాయి. ఆయన చూపించిన సమానత్వం, న్యాయం, విద్యా సాధికారత మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి. ఆయన ఆలోచనలను కార్యరూపంలో పెట్టడం ద్వారా మాత్రమే నిజమైన శ్రద్ధాంజలి అర్పించినట్లవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, జై భీమ్ సంఘాల ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొని డా. అంబేద్కర్ విగ్రహంకి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు

### సచివాలయాలు అంగన్వాడి కేంద్రాలు

## పరిశీలించిన ఐసిడిఎస్ పిడి విమలారాణి



దత్తిరాజేరుడిసెంబర్ 6,(తరంగాలు): మండలంలోని షికారు గంజి. రామచంద్రపురం పాచలవలస కోరపు కొత్తవలస గ్రామ సచివాల యాలు అంగన్వాడీ కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి ఐ సి డి ఎస్ పిడిటి విమలారాణి శనివారం పరిశీలించా రు. సచివాలయ సిబ్బంది యొక్కహాజరు స్పందన శానిటేషన్ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని కార్యదర్శులుకు సూచించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి కేంద్రాల పనితీరును పరిశీలిం చారు. కేంద్రంలో ఉన్న స్టాకు రికార్డులను పరిశీలించారు. పిల్లలు పిల్లలకు మెనూ సక్రమంగా పెట్టాలని అంగన్వాడి సిబ్బందికి తెలిపారు గర్భిణీలకు బాలింతలకు సరుకులు క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్యామలత పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

### డా.బి.ఆర్. అంబేద్కర్‌కు

## ఘన నివాళి అర్పించిన నాయకులు



తగరపువలస డిసెంబర్ 6,(తరంగాలు): స్థానిక చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం భారతరత్న డా" బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు తాటిపూడి అప్పలరాజు, టి డి పి జీవీఎంసీ 1వవార్డు అధ్యక్షుడు తమ్మిన సూరిబాబు, కొప్పల క ృష?, నరవ రామారావు, సుబ్బారావు, ఉప్పాడ నాగేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశానికి డా" అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు

## టెక్కలి అంబేద్కర్ చౌరస్తా అభివృద్ధికి మంత్రి చొరవ

టెక్కలి డిసెంబర్ 6,(తరంగాలు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ అనుబంధ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు టెక్కలిలోని అంబేద్కర్ జంక్షన్ సుందరీకరణ పనులపై పలు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఎన్– ఎమ్ (నౌపడ–మెలియాపుట్టి) రోడ్లో అంబేద్కర్ జంక్షన్ నుంచి గవర్నమెంట్ జూనియర్ కాలేజీకి గేటు వరకు సిసి రోడ్డు నిర్మాణం గూర్చి. జిల్లా పరిషత్ రోడ్లో ఉన్న బీటీ రోడ్డుకు అనుసంధానం చేస్తూ అంబేద్కర్ జంక్షన్ నుంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వరకు సీసీ రోడ్డు నిర్మాణం గూర్చి. తొలిసూరిపల్లి రోడ్ లో అంబేద్కర్ జంక్షన్ నుంచి టెక్కలి టౌన్ లోని మురుగనీరు పోయే దుంపలచెరువు వరకు రహదారికిరువైపులా కాలువతో కూడిన సి.సి రోడ్డు మరియు అవసరమైన చోట్ల కల్వర్టుల నిర్మాణం గూర్చి. ఈ కార్యక్రమంలో రోడ్లు, భవనాలు (ఆర్‌బి) శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ఇంజనీర్



రవికాంత్ , గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం (ఆర్ డ బల్యూఎస్). డిప్యూటీ ఇంజనీర్ ఎస్.రామకృష? తదితరులు పాల్గొన్నారు

# సిరీస్ పట్టేశారు



హైదరాబాద్, : సౌత్ ఆఫ్రికాతో మూడు వన్డేల సిరీ స్‌ను భారత్ 2 కైవసం చేసుకుంది. శనివారం విశాఖపట్నంలో జరిగిన ఆఖరి వన్డే లో 9 వికెట్ల తేడాతో మరో 10.1 ఓవర్లు మిగిలిఉండగానే లక్ష్యాన్ని ఛేదించి, ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న ఇండియా.. సఫారీలను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. సఫారీలు 47.5 ఓవ ర్లలో 270 పరుగులకు ఆలౌటయ్యారు. ఈ లక్ష్యాన్ని టీమ్ండియా 39.5 ఓవర్లలోనే ఒకే ఒక వికెట్ కోల్పోయి ఛేదించిందియశస్వి జైశ్వల్ 121 బంతుల్లో 116 పరుగులు చేసి వన్డేల్లో మొదటి సెంచరీ సాధించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గానూ నిలిచాడు. రోహిత్ శర్మ 73 బంతుల్లో 75 పరుగులు చేశాడు. రోహిత్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చి న కోహ్లి 45 బంతుల్లో 65 పరుగులతో స్కో ర్‌ను పరుగులు పెట్టించాడు. దీంతో భారత జట్టు 2 తేడాతో సిరీస్‌ను దక్కించుకుంది. రోహిత్, జైస్వాల్ తొలి వికెట్‌కు 155 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. జైస్వాల్, కోహ్లి అభేద్యమైన రెండో వికెట్‌కు 84 బం తుల్లో 116 పరుగులు జోడించి భారత్‌కు ఘన విజయం అందించారుటాస్ ఓడి బ్యా టింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టుకు ఓపెనర్ క్వింటన్ డి కాక్ అదుతేమైన ప్రదర్శన ఇచ్చాడు. ఈ సిరీస్‌లో ఫామ్‌లో లేని డి కాక్ ఈ కీలక మ్యాలో 80 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. 89 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 106 పరుగులు చేశాడు. కెప్టెన్ టెంబా బావుమా (48 పరుగులు) తో కలిసి డి కాక్ 113 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. భారత బౌలింగ్ విభాగం అదు ేత ప్రదర్శన చేసింముఖ్యంగా పేసర్ ప్రసి ద్ధ క ృష?, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ రాణించి చెరో 4 వికెట్లు తీశారు. ప్రసిద్ధ్ తన 29వ ఓవర్‌లో మాథ్యూ బ్రీట్జ్‌కే (ఎల్‌బీడబ్ల్యూ), గత మ్యాచ్ సెంచరీ హీరో ఐడెన్ మార్క్రమ్‌లను అవుట్ చేసి డబుల్ స్ట్రోక్ ఇచ్చాడు. ఆ తర్వాత డి కాక్ (106)ను కూడా అవుట్ చేసి సౌతాఫ్రికా వెన్ను విరిచాడు. స్పిన్నర్ కుల్దీప్ తన ఓవర్లలో డెవాల్డ్ బ్రెవిస్, మార్కో జాన్సె న్, కార్బిన్ బోష్, లుంగీ ఎన్గిడిలను అవుట్ చేసి మిడిల్, లోయర్ ఆర్డర్‌ను దెబ్బతీశాడుస్కోరు బోరుభారత్: యశస్వి జైస్వాల్ (116బీ 12 ఫోర్లు, 2 సిక్స్‌లు), రోహిత్ శర్మ (75, 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (65 నాటౌ ట్, 6 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. సౌతాఫ్రికా: క్వింటన్ డికాక్ (106, 8 ఫోర్లు, 6 సిక్సులు), తెంబా బావుమా (48, 5 ఫోర్లు), డెవాల్ బ్రెవిస్ (29), మాథ్యూ బ్రిట్కీ (24), కేశవ్ మహరాజ్ (20 నాటౌ ట్), మార్కో యాన్సెన్ (17) పరుగులు చేశారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 4, ప్రసిద్ధ క ృష? 4, హరదీప్ సింగ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టారుయశస్వి తొలి సెంచరీవిశాఖ వేదికగా జరిగిన మూడో వన్డేలో యశస్వి జైశ్వాల్ తన కేరీర్‌లోనే వన్డే ఫార్మాట్‌లో తొలి శతకం బాదాడు. ఓపెనర్‌గా వ చ్చిన జైశ్వాల్.. 75 బంతుల్లో అర్ధ శతకం చేశాడు. మరో 30 బంతుల్లోనే మూడంకెల స్కోరు అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో సెంచ రీ చేయడంతో మూడు ఫార్మాట్లలో శతకం చేసిన ఆరో భారత క్రికెటర్‌గా జైశ్వాల్ నిలిచాడు. సురేశ్ రైనా, రోహిత్ శర్మ, కేఎల్ రా హుల్, విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్ కూడా మూడు ఫార్మాట్లలో శతకాలు బాదారు.రోహిత్ శర్మ రికార్డుసఫారీలతో మూడో వన్డే ద్వారా రోహిత్‌శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి 20 వేల పరుగుల మైలు రాయిని పూర్తి చేసుకున్నాడు.

## టాస్.. కనీసం విశాఖలోనైనా..

ఫార్మాట్లు మారుతున్నాయి.. వేదికలు మారుతున్నాయి... క్యాలెండర్లూ మారుతున్నాయి... కెప్టెన్లు మారుతున్నారు.. కానీ టాస్ విషయంలో టీమ్ఇండియా రాత మాత్రం మారడం లేదు. వన్డేల్లో ఇప్పటివరకు భారత జట్టు వరుసగా 20 టాస్‌లు ఓడిపోయింది. ఈ పరంపర ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే వరల్డ్‌కప్ 2023 ఫైనల్ మ్యాచ్ (19 నవంబర్) నుంచి ప్రారంభమైంది. అంతకుముందు చివరిసారిగా టీమ్ఇండియా వన్డే వరల్డ్ కప్ 2023లో న్యూజిలాండ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో టాస్ గెలిచింది. ఆ తర్వాత ఇప్పటివరకు భారత జట్టు టాస్ గెలిచిందే లేదు. అప్పటినుంచి టీమ్ఇండియాకు ముగ్గురు కెప్టెన్లుగా వ్యవహరించారు. వీరిలో రోహిత్ శర్మ అత్యధికంగా 12 సార్లు టాస్ ఓడిపోయాడు. తర్వాత కేఎల్ రాహుల్ (%ఖూ =ఖ్రఫ్రబశ్రీ%) 5, శుభ్‌మన్ గిల్ (%హ్ప్రబఎఖ్రఅ +అశ్రీశ్రీ%) 3 సార్లు టాస్ కోల్పోయారు. వన్డేల్లో అత్యధికంగా టాస్‌లు ఓడిపోయిన రికార్డ్ ఇంతకుముందు నెదర్లాండ్స్ పేరిట ఉండేది. ఆ జట్టు






## పిక్ ఆఫ్ ది డే: అసలైన కిస్సిక్ ఫోటో

నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా వుండే శ్రీ లీల తాజాగా పుష్ప: ది రూల్ చిత్రంలోని కిస్సిక్ సెట్ నుండి సరదాగా గడిపిన సందరాలేను సోషల్ మీడియాలో షేర్ చేసింది%సాధారణంగా కొన్ని కొన్ని క్రేజీ కాంబినేషన్లకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయితే మాత్రం ఆ ఫోటోలు సోషల్ మీడియాలో ఎంతలా హాట్ టాపిక్ గా మారుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కొన్ని ప్రేక్షకులను ఆకట్టుకుంటే.. మరికొన్ని పిక్ ఆఫ్ ది డే గా నిలిచిపోతాయి. సరిగ్గా ఇప్పుడు అలాంటి ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అంతేకాదు ఇది కదా అసలైన కిస్సిక్ ఫోటో అంటూ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. మరి అసలు విషయం ఏమిటో ఆ ఫోటోలో ఏముందో ఇప్పుడు చూద్దాంనిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా వుండే శ్రీ లీల తాజాగా పుష్ప: ది రూల్ చిత్రంలోని కిస్సిక్ సెట్ నుండి సరదాగా గడిపిన సందరాలేను సోషల్ మీడియాలో షేర్ చేసింది.ఆ ఫోటోలలో అల్లు అర్జున్ తో కలిసి దిగిన ఫోటో స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలబడమే కాకుండా ఇది కదా అసలైన కిస్సిక్ ఫోటో అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీలీల షేర్ చేసిన ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది.ఇకపోతే శ్రీలీల షేర్ చేసిన ఫోటోలు, వీడియోలలో అల్లు అర్జున్ తో పాటు దర్శకుడు సుకుమార్, మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ తో పాటు అల్లు అర్జున్ కూతురు అల్లు అర్హా తో చేసిన అల్లరికి సంబంధించిన వీడియోను కూడా ఈమె షేర్ చేసింది.. . " కిస్సిక్ సాంగ్ కి ఏడాది.. గ్రేట్ ఫుల్" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. పైగా ఆమె షేర్ చేసిన ఫోటోలు కిస్సిక్ సాంగ్ సెట్ నుంచి షేర్ చేయడంతో ఇన్సైడ్ ఫోటోలు చూసిన అభిమానులు కూడా ఎగ్జైట్ అవుతున్నారుఇదిలా ఉండగా అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం పుష్ప. రష్మిక మందన్న హీరోయిన్గా నటించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. పాన్ ఇండియా లెవెల్ లో సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. ఇందులో సమంత ఊ అంటావా మావా అనే స్పెషల్ సాంగ్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాకు సీక్వెల్ గా 2024లో పుష్ప: ది రూల్ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే.. ఇందులో కూడా రష్మిక , అల్లు అర్జున్ నటించగా.. శ్రీ లీల స్పెషల్ సాంగ్ చేసింది." కిస్ కిస్ కిస్సిక్" అంటూ స్పెషల్ సాంగులో అదరగొట్టేసింది శ్రీ లీల. ఇకపోతే ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద అత్యధిక కలెక్షన్లు వసూలు చేసి రికార్డు సృష్టించింది. 1800 కోట్లకు పైగా కలెక్షన్లు రావడమే కాకుండా ఇండియన్ బాక్స్ ఆఫీస్ వద్ద

### చక్కనమ్మ చిక్కినా

# అందమే అన్నట్లు..!

అందంతో పాటు, ప్రతిభ ఉన్న నటి అయినప్పటికీ షాలిని పాండేకు దక్కాల్సిన గుర్తింపు, స్టార్డం దక్కలేదు అని ఆమె అభిమానులు అంటూ ఉంటారు.ఇండస్ట్రీ ఏదైనా హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చిన మొదటి సినిమాతోనే సూపర్ హిట్ దక్కించుకోవడం అనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. ఒకవేళ అలా మొదటి సినిమాతోనే సూపర్ హిట్ను సొంతం చేసుకుంటే ఆ హీరోయిన్ వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం రాదు. వరుస సినిమా ఆఫర్లు దక్కించుకుని కెరీర్లో దూసుకు పోవడం మనం చూస్తూ ఉంటాం. ఆ తర్వాత కెరీర్ గురించి పక్కన పెడితే వరుసగా నాలుగు అయిదు సినిమాలకు సైన్ చేయడం మనం చూస్తూ ఉంటాం. కానీ అర్జున్ రెడ్డి వంటి బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న హీరోయిన్ షాలిని పాండే పాపం కెరీర్ పరంగా ఏమాత్రం ముందుకు సాగలేక పోయింది. షాలిని పాండే మొదటి సినిమా హిట్ అయినా ఆ తర్వాత నుంచి ఆఫర్లు పెద్దగా రాలేదు. ఆ సినిమాలో ఆమె పోషించిన పాత్ర కారణంగా ఆఫర్లు రాలేదా... మరేదైనా కారణమా అనే విషయమై ఇప్పటికీ చర్చ జరుగుతూనే ఉందిఅర్జున్ రెడ్డి హీరోయిన్కి ఆఫర్లు...అందంతో పాటు, ప్రతిభ ఉన్న నటి అయినప్పటికీ షాలిని పాండేకు దక్కాల్సిన గుర్తింపు, స్టార్డం దక్కలేదు అని ఆమె అభిమానులు అంటూ ఉంటారు. సోషల్ మీడియాలో ఆమెను ఫాలో అయ్యే లక్షల మంది ఆమెకు ఇంకాస్త మెరుగ్గా సినిమా ఆఫర్లు రావాల్సింది అనే అభిప్రాయంను వ్యక్తం చేస్తారు. ముందు ముందు అయినా ఈ అమ్మడికి వరుస ఆఫర్లు వస్తాయి అనే విశ్వాసంతో ఎదురు చూస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమె రెగ్యులర్గా షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలు, వీడియోల కారణంగా ఎప్పటికప్పుడు వైరల్ అవుతూనే ఉంటుంది. ఆ సమయంలో ఈమెకు కచ్చితంగా హీరోయిన్గా మంచి భవిష్యత్తు ఉందని చాలా మంది అనుకుంటూ ఉంటారు. తీరా చూస్తే సినిమా ఆఫర్లు కనుమరుగు అవుతూ ఉంటాయి. కనీసం చిన్న సినిమాల్లో నటించే అవకాశాలు రాకపోవడంతో ఈ అమ్మడు ఆఫర్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందిసోషల్ మీడియాలో అందాల ఫోటోలు...సోషల్ మీడియాలో ఎప్పటి మాదిరిగానే తాజాగా మరో అందమైన ఫోటో షూట్ ను షాలిని పాండే షేర్ చేసింది. వైట్ డ్రెస్లో సాధారణంగానే అమ్మాయిలు మరింత అందంగా కనిపిస్తూ ఉంటారు. షాలిని పాండే విభిన్నమైన ఈ వైట్ ఔట్ ఫిట్ను ధరించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ మరోసారి నిరూపితం అయ్యింది. క్లీవేజ్ షో చేస్తూ చూపు తిప్పనివ్వకుండా అందంగా కనిపిస్తున్న షాలిని పాండే ఈ ఔట్ ఫిట్ లో అంతకు మించి అన్నట్లుగా ఉందని పలువురు అంటూ ఉన్నారు. ఇక ఈ ఫోటోల్లో షాలిని కాస్త బక్క చిక్కినట్లు గా అనిపిస్తుంది. అందుకే నెటిజన్స్ ఈ అమ్మడు చిక్కినా అందంగానే ఉంది అన్నట్లుగా కామెంట్స్ చేస్తున్నారు. చక్కన్నమ్మ చిక్కినా అందమే అంటూ మరికొందరు సోషల్ మీడియా ద్వారా ఈ ఫోటోలు షేర్ చేస్తూ తెగ కామెంట్స్ చేస్తూ వైరల్ చేస్తున్నారుఇడ్లీ కడై సినిమాలో ధనుష్ కి జోడీగా...ఈ అమ్మడి సినిమాల విషయానికి వస్తే ఈ ఏడాదిలో ధనుష్ హీరోగా నటించిన ఇడ్లీ కడై తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అందులో మెయిన్ హీరోయిన్ పాత్రకు ఏమాత్రం తగ్గకుండా షాలిని పాండే నటించింది. అయితే కాస్త నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్ర కావడం విశేషం. గత ఏడాది ఈమె మహారాజ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అందులో ఈ అమ్మడి పాత్ర పరిమితంగా ఉండటంతో గుర్తింపు దక్కించుకోలేక పోయింది. ఆఫర్లు అయితే వస్తున్నాయి కానీ ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చి పెట్టడం లేదు, తద్వారా దక్కాల్సిన మరిన్ని ఆఫర్లు దక్కడం లేదు అనేది ఈమె అభిమానుల కంప్లైంట్. వచ్చే ఏడాది ఈమె నటిస్తున్న రాహు కేతువు అనే సినిమా రాబోతుంది.



# భాగ్యనరంలో అంతర్జాతీయ వేడుక



హైదరాబాద్, : భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ దేశ విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల నిపుణులు, విద్యావేత్తలు, అంతర్జాతీయ సం స్థల ప్రతినిధులు తరలిరానున్నారు. రాష్ట్ర భవిష్యత్తును ఆవిష్కరించే దిశగా జరిగే ఈ గ్లోబల్ సమ్మిట్లో రెండు రోజులపాటు మొత్తం 27 ప్రత్యేక ప్యానెల్ చర్చలు జరుగుతాయిఎనర్జీ, గ్రీన్ మొబిలిటీ, ఐటీ సెమీకం డక్టర్లు, హెల్త్, ఎడ్యుకేషన్, టూరిజం, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, వ్యవసాయం, పరిశ్రమలు, మహిళా వ్యాపారవేత్తల ప్రోత్సాహం, గిగ్ ఎకానమీ, సామాజిక సంక్షేమం, స్టార్టప్లు వంటి విభిన్న రంగాలపై చర్చలు ఉంటాయి. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, వరల్డ్ బ్యాం క్, ఆషియన్ డెవలప్మెంట్ బ్యాంక్, యూనిసెఫ్ ప్రతినిధులతో పాటు టెరీ, బీసీజీ, మైక్రా న్ ఇండి యా, హిటాచీ ఎనర్జీ, ఓ2 పవర్, గ్రీన్కో, అపో లో హాస్పిట ల్స్, ఐఐటీ హై దరాబాద్, నాస్కా మ్, సాఫ్రాన్, డీఆర్డీఓ, స్కైరూట్, ధృవ స్పేస్, అముల్, లారస్ ల్యాబ్స్, జీఎంఆర్, టాటా రియాల్టీ, కోటాక్ బ్యాంకు, గోల్డ్మన్ సాచ్స్, బ్లాక్స్టోన్, డెలాయిట్, క్యాపిటలాండ్, స్విగ్గీ, ఏడబ్ల్యూఎస్, రెడ్ హెల్త్, పీవీఆర్ ఐనాక్స్, సిఖ్యా ఎంటర్టైన్మెంట్, తాజ్ హెూటల్స్, వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు.సినీ, క్రీడా ప్రముఖులు గ్లోబల్ సమ్మిట్ సదస్సులో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా వం టి క్రీడా ప్రముఖులు 'ఒలంపిక్ గోల్డ్ క్వెస్ట్' సెషన్లో పాల్గొంటారు. రాజమౌళి, రితేష్ దేశ్ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమా చోప్రా వంటి సినీ ప్రముఖులు 'క్రియేటివ్ సెంచ్యూరీ పవర్ అండ్ ఎంటర్టైన్మెంట్' చర్చలో పాల్గొంటారు. ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు, అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమ్మిట్ నిర్వహ ణ ఏర్పాట్లతో పాటు సదస్సుకు తరలివచ్చే ప్రతినిధులను సమన్వ యం చేస్తున్నారు.దావోస్లో ప్రతి ఏటా జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ను తలపించేలా అంతర్జాతీయ స్థాయిలో ఈ సదస్సు జరగాలని సీఎం స్వయంగా ఈ సదస్సు ఏర్పాట్లను నిరంతరం సమీక్షిస్తున్నారు. అధికారులతో ఇ ప్పటికే పలుమా ర్లు సమావేశాలు నిర్వహించారు. ఈ సద స్సు వేదికలో రెండో రోజున డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ను ఆవిష్కరిస్తుం ది. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్మ్యాప్ను ఈ డాక్యుమెంట్లో పొందుప రిచా రు. ఈ సదస్సులో అన్ని రంగాల్లో భవిష్యత్తు తెలంగాణ అభివృద్ధికి అవసరమైన పెట్టుబ డులు, టెక్నాలజీ భాగస్వామ్యాలు, నూతన ఆవిష్కరణల దిశగా సమగ్ర ప్రణాళికలను పొందుపరిచారు.





## రుక్కు కోసం స్టార్స్ వెయిటింగ్..?

కన్నడ భామ రుక్మిణి వసంత్ ఇప్పుడు సూపర్ ఫామ్ కొనసాగిస్తుంది. కన్నడలో అమ్మడు చేస్తున్న సినిమాలు సూపర్ హిట్ అవ్వడమే కాదు ఆమెకు సౌత్ లో బీభత్సమైన క్రేజ్ తెచ్చాయి. కాంతారా చాప్టర్ 1లో కనకావతి రోల్ లో అమ్మడి పరార్మేన్స్, గ్లామర్ అన్నీ రుక్మిణికి మరింత పాపులారిటీ తెచ్చాయి. అందుకే అమ్మడికి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ఆల్రెడీ ఈ అమ్మడు ఎన్ టీ ఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్ ప్రాజెక్ట్ లో నటిస్తుంది. ఈ సినిమాలో రుక్మిణికి కూడా మంచి రోల్ దక్కినట్టు తెలుస్తుందిటాలీవుడ్ లో వరుస స్టార్ హీరోలతో రుక్మిణి వసంత్.రుక్మిణి వసంత్ ఎన్టీఆర్ తర్వాత టాలీవుడ్ లో వరుస స్టార్ హీరోలతో జత కట్టే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. అమ్మడికి తెలుగులో కూడా సూపర్ క్రేజ్ ఏర్పడింది. రష్మిక, పూజా హెగ్డే లాంటి వాళ్లను వెనక్కి నెట్టి రుక్మిణి ప్రస్తుతం ట్రెండింగ్ లో ఉంటుంది. అందుకే స్టార్స్ కూడా ఆమెకే ఓటేస్తున్నారు. రుక్మిణి వసంత్ ఎన్ టీ ఆర్ సినిమా రిలీజ్ అవ్వడమే ఆలస్యం నెక్స్ట్ లిస్ట్ లో అల్లు అర్జున్, రామ్ చరణ్ కూడా ఉన్నారని తెలుస్తుందిసుకుమార్ చరణ్ కాంబినేషన్ సినిమాలో రుక్మిణి వసంత్ నే హీరోయిన్ గా తీసుకునే అవకాశం ఉందని తెలుస్తుంది. ఇక అల్లు అర్జున్, అట్లీ మూవీ తర్వాత నెక్స్ట్ సినిమాకు యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉన్న రుక్మిణి వసంత్ నే తన సినిమాలో తీసుకోవాలనే ప్లానింగ్ ఉందట. సో రుక్మిణి ఈ కొత్త జోడీలు ఫ్యాన్స్ కి సూపర్ ఎంటర్టైన్మెంట్ అందిస్తాయి. ఐతే రుక్మిణి వసంత్ కేవలం స్టార్ హీరోలతోనే కాదు తెలుగులో మంచి లవ్ స్టోరీస్ చేయాలని ఆడియన్స్ కోరుతున్నారుసప్త సాగరాలు దాటి సినిమాలో ప్రియ పాత్రలో.సప్త సాగరాలు దాటి సినిమాలో ప్రియ పాత్రలో అలరించిన రుక్మిణి తెలుగులో కూడా అలాంటి లవ్ స్టోరీస్ ని చేస్తే బెటర్ అని భావిస్తున్నారు. కమర్షియల్ సినిమాలు చేసినా ఆమె మార్క్ నటనతో ఆకట్టుకుంటే మాత్రం రుక్మిణి నెక్స్ట్ టాలీవుడ్ బిగ్ స్టార్ అయ్యే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. తెలుగులో నిఖిల్ తో అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమా చేసింది కానీ అది ఎలా వచ్చిందో అలానే వెళ్లింది. అందుకే ఎన్ టీ ఆర్ సినిమాతో అమ్మడు గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలని ఫిక్స్ అయ్యిందికన్నడలో పాపులారిటీ ఉన్న రష్మిక తెలుగులో కాస్త ఫామ్ రాగానే అక్కడ సినిమాలు తగ్గించింది ఐతే రుక్మిణి మాత్రం తెలుగు సినిమాలు చేసినా కూడా కన్నడ ఛాన్స్ లను మాత్రం అసలు వదిలేదని అంటుంది. మరి అమ్మడు అక్కడ ఇక్కడ ఎలా బ్యాలెన్స్ చేస్తుంది అన్నది చూడాలి.

## హీట్ పెంచేసిన అనన్య..
## కుర్రకారు ఏమైపోతారో..

అనన్య పాండే చిత్రాల విషయానికొస్తే.. కార్తీక్ ఆర్యన్ తో కలిసి రొమాంటిక్ డ్రామా ' తు మేరీ మెయిన్ తేరా, మెయిన్ తేరా తు మేరీ ' సినిమాలో నటిస్తోంది.ప్రముఖ హార్ట్ సర్జన్ శరద్ పాండే మనవరాలిగా.. ప్రముఖ సినీ సెలబ్రిటీ చుంకీ పాండే కూతురిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అనన్య పాండే. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది.. బాలీవుడ్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్న అనన్య పాండే.. అందులో భాగంగానే ప్రముఖ టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన లైగర్ సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు కూడా పరిచయమైందిఇందులో తన నటనతో ఆకట్టుకుంది

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com